# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1





సంపుటి : 14 సంచిక : 336 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 24-11-2025 పేజీలు : 12 వెల రూ.3/




# సాయి మార్గాన నడుద్దాం..!

## పుట్టపర్తిలో ఘనంగా సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు

**మానవ రూపంలో అవతరించిన దేవుడు సత్యసాయి: సీఎం చంద్రబాబు**

**వేడుకలకు హాజరైన ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి**

**సత్యసాయి ట్రస్ట్ ద్వారా విద్య, వైద్య, తాగునీటి సేవలను గుర్తుచేసిన ముఖ్యమంత్రి**

**పుట్టపర్తినవంబర్ 23**
ఏపీ, తెలంగాణ ప్రభుత్వాల ఆధ్వర్యంలో అధికారికంగా వేడుకల నిర్వహణ సత్యసాయిబాబా శతజయంత్యుత్సవాలు ఆదివారం పుట్టపర్తిలో ఘనంగా జరిగాయి. ఆయన చూపిన మార్గంలో పయనిద్దామని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, పలువురు ప్రముఖులు పిలుపిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం, సత్యసాయి సెంట్రల్ ట్రస్టు ఉమ్మడిగా నిర్వహించిన ఈ వేడుకల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సీఎంలు చంద్రబాబు, రేవంత్‌రెడ్డి, త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి, మేఘాలయ, ఉత్తరాఖండ్ హైకోర్టుల చీఫ్ జస్టిస్‌లు, రాష్ట్ర మంత్రులు లోకేశ్, సవిత తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వాలతో పోటీపడి సేవ చేశారు

**: సత్యసాయికి సీఎం రేవంత్ రెడ్డి నివాళి**

**పాలమూరు దాహార్తిని తీర్చిన ఘనత సత్యసాయి ట్రస్టుదేనని వ్యాఖ్య**

**తెలంగాణలోనూ అధికారికంగా సత్యసాయి వేడుకలు**

## చరిత్ర సృష్టించిన భారత మహిళలు..

**తొలి అంధుల టీ20 ప్రపంచకప్ కైవసం**



**ఫైనల్‌లో నేపాల్‌పై 7 వికెట్ల తేడాతో ఘన విజయం**

**టోర్నీలో ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా నిలిచిన భారత జట్టు**

**ఫైనల్‌లో 44 పరుగులతో రాణించిన ఖులా షరీర్**

**కొలంబో వేదికగా జరిగిన తుది పోరు**

భారత మహిళల అంధుల క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. మొట్టమొదటిసారిగా నిర్వహించిన మహిళల అంధుల టీ20 ప్రపంచకప్‌ను కైవసం చేసుకుని సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. కొలంబో వేదికగా జరిగిన ఫైనల్‌లో నేపాల్‌పై 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి విశ్వవిజేతగా నిలిచింది. టోర్నమెంట్ ఆసాంతం అద్భుత ప్రదర్శన కనబరిచిన భారత జట్టు, ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా అజేయంగా టైటిల్‌ను ముద్దాడింది.ఫైనల్ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత్ తొలుత ఫీల్డింగ్ ఎంచుకుంది. భారత బౌలర్ల కట్టుదిట్టమైన బౌలింగ్‌కు నేపాల్ బ్యాటర్లు తడబడ్డారు. నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి మిగతా 2లో...

## నేడు ఏలూరుకి ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్



అమరావతి, **నవంబర్ 23(**
ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల మండలం ఐ.ఎస్.జగన్నాథపురంలోని నరసింహస్వామి క్షేత్రంలో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సోమవారం శ్రీకారం చుట్టనున్నారు. ఇటీవల ఆలయానికి ప్రభుత్వం మంజూరు చేసిన 30 ఎకరాల భూమి కేటాయింపు పత్రాలను అధికారులకు అందజేసి, అక్కడే అభివృద్ధి పనులకు శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తారు. అలాగే ఐ.ఎస్.జగన్నాథపురం గ్రామంలో 120 మీటర్ల మేర అభివృద్ధి చేసిన పంచాయతీరాజ్ మ్యాజిక్ డ్రెయిన్‌ను పరిశీలిస్తారు.

## తీవ్ర సంక్షోభంలో రైతులు

**సీఎం చంద్రబాబుపై ఘాటు విమర్శలు చేసిన జగన్**

**పంటల ధరలు పతనమైనా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శ**

**దుబారా ఖర్చులకు కోట్లు కేటాయిస్తూ రైతులను విస్మరించారని ఆరోపణ**

**ఉచిత పంటల బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ వంటివి నిర్వీర్యం చేశారని ధ్వజం**

**ప్రభుత్వ వైఫల్యాలపై రైతులు కాలర్ పట్టుకునే రోజు వస్తుందని హెచ్చరిక**



అమరావతి, **నవంబర్ 23(**
ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ పాలనలో రైతులు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయారని, వారి బతుకులు ఆగమ్యగోచరంగా మారాయని వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో విమర్శించారు. రికార్డు స్థాయిలో పంటల ధరలు పతనమైనా ప్రభుత్వం కనీసం కన్నెత్తి చూడటం లేదని, ఇది చంద్రబాబు దుర్మార్గ పాలనకు నిదర్శనమని ఆయన మండిపడ్డారు. మిగతా 2లో...

## ఏఐ సద్వినియోగానికి ప్రపంచ కూటమి అవసరం

**-జి 20 సమ్మిట్ లోప్రధాని నరేంద్ర మోడీ పిలుపు**

**నవంబర్ 23**
దుర్వినియోగం అరికట్టేందుకు ప్రపంచ కట్టుబాట్ల కూటమి ఏర్పాటు అవసరం అని ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు నిచ్చారు. జి 20 సమ్మిట్ లో ఆయన మూడో సెషన్‌లో ఆదివారం టి, వి నూత్న పరిణామాల విషయంపై విశ్లేషణాత్మక ప్రసంగం చేశారు. అత్యంత కీలకమైన సాంకేతిక తు మానవ కేంద్రీకృతం కావాల్సిందే. 2లో...



## నేడు సుప్రీంకోర్టుకు కొత్త సీజే...

**భారత 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్**

**సోమవారం బాధ్యతలు స్వీకరించనున్న నూతన సీజేఐ**

**2027 ఫిబ్రవరి 9 వరకు పదవిలో కొనసాగింపు**



## గ్లోబల్ సమ్మిట్‌కు అంతర్జాతీయ స్థాయి ఏర్పాట్లు

**డిసెంబర్ 8, 9 తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్**

**హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో ఏర్పాట్లను సమీక్షించిన సీఎం రేవంత్**

**అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశం**

**సదస్సులో 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ డాక్యుమెంట్ విడుదల**



**హైదరాబాద్ నవంబర్ 23**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించ తలపెట్టిన 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్' ఏర్పాట్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం సమీక్ష నిర్వహించారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లోని భారత్ ఫ్యూచర్ సిటీలో జరగనున్న ఈ సదస్సు వేదికను ఆయన సందర్శించి, ఏర్పాట్లను పరిశీలించారు. సదస్సు ఏర్పాట్లు అంతర్జాతీయ స్థాయిలో

## నేనూ రైతుబిడ్డనే

**మీకు అండగా ఉంటా..**

**అన్నదాతలకు చంద్రబాబు లేఖ**

**నేటి నుంచి 'రైతన్నా.. మీ కోసం'**

**లాభసాటి సాగుకు పంచసూత్రాలపై అవగాహన**

**అన్నదాతల ఇళ్లకు ప్రజాప్రతినిధులు, అధికారులు**

**టెక్నాలజీ తోడైతే రైతుకు తిరుగుండదు: సీఎం**

అమరావతి, **నవంబర్ 23**
పంచ సూత్రాలతో లాభసాటి వ్యవసాయ విధానాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు 'రైతన్నా.. మీకోసం' కార్యక్రమాన్ని రాష్ట్రప్రభుత్వం సోమవారం నుంచి చేపడుతోంది. వారం రోజులు జరిగే ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు అన్నదాతల ఇళ్లకే రానున్నారు.



# సాయి మార్గాన నడుద్దాం..!

(మొదటి పేజీ తరువాయి)

దేశ విదేశాల నుంచి వచ్చిన భక్తులు సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు. మంగళవాయిద్యాలు, భజనలు, సాయినామ జపంతో పుట్టపర్తి మార్మోగింది.
భగవాన్ సత్యసాయి 1926 నవంబరు 23న ఒక లక్ష్యం కోసం ఈ పుణ్యభూమిలో అవతరించిన మహోన్నత వ్యక్తి అని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ పవిత్ర నేలపై 86 ఏళ్లపాటు తన జీవన ప్రయాణాన్ని సాగించిన బాబా, తన బోధనలను ప్రపంచానికి అందించారన్నారు. భక్తులకు జ్ఞానాన్ని బోధించి, సన్మార్గం చూపారని కొనియాడారు. సత్యసాయి శతజయంత్యుత్సవాల్లో ఆయన ప్రసంగించారు. మానవ రూపంలో మనం చూసిన దైవమే బాబా అని కొనియాడారు. 'సమాజ సేవ, సమస్యకు పరిష్కారం, ఆధ్యాత్మిక భావన, ప్రశాంత జీవనం, ముక్తి మార్గంతో కోట్ల మంది జీవితాలను బాబా ప్రభావితం చేశారు. ఎనిమిదేళ్ల వయసు నుంచే దైవచింతన కలిగి భిన్నంగా వ్యవహరించారు. 1940 మే 23న సత్యసాయి వయసు 14 ఏళ్లు. అప్పుడే ఆయన సత్యనారాయణరాజు నుంచి సత్యసాయిగా సాక్షాత్కరించారు. అవతరించడానికి ఈ పుణ్యభూమిని ఎంచుకున్నారు. చిత్రావతి నది ఒడ్డున పుట్టపర్తిని ఆధ్యాత్మికతకు, దైవత్వానికి నిలయంగా మార్చారు. లవ్ ఆల్-సర్వ్ ఆల్, హెల్ప్ ఎవర్-హర్ట్ నెవర్ అని బోధించారు. సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింస సిద్ధాంతాలతో నూతనాధ్యాయం ప్రారంభించారు.
విశ్వశాంతి, విశ్వ సౌభాగ్యం, సకల జనుల సంక్షేమాన్ని ఆయన కోరుకున్నారు. భగవాన్ మనో దర్శనం ద్వారా దేశ, విదేశాల నుంచి సంపన్నులు, ప్రముఖులు వచ్చి ఆయన సేవా మార్గాన్ని అనుసరించారు. ఎవరూ పిలవకున్నా.. వారంతటవారే వచ్చి ఆయన సిద్ధాంతాన్ని పాటించారు. డబ్బు, పదవి, పేరు ఉన్నా.. ఎక్కడా లేని ప్రశాంతత పుట్టపర్తిలో పొందారు. బాబా లేకపోయినా ఆయన నింపిన స్ఫూర్తి ఉంది. శతజయంతితోపాటు ఈ రోజుకు మరో విశిష్టత ఉంది. ప్రశాంతి నిలయాన్ని నిర్మించి 75 ఏళ్లయింది. ఇది ఆధ్యాత్మిక సంబరాలకు వేదికైంది. భక్తుల బాధలు, కష్టాలకు పరిష్కారం చూపే నిలయంగా మారింది. ప్రశాంతి నిలయం ఒక ఎనర్జీ సెంటర్' అని అన్నారు.



### సత్యసాయి సంస్థలతో సేవలకు రూపం

మానవ సేవే.. మాధవ సేవగా భావించే బాబా.. సత్యసాయి సెంట్రల్ ట్రస్టు ద్వారా సేవలను మరింత విస్తరించారని చంద్రబాబు చెప్పారు. విద్య నుంచి వైద్యం వరకు, తాగునీటి నుంచి మానసిక సంతృప్తి వరకూ అందరికీ అన్నీ దక్కేలా చేశారని.. 1960లో ఆయన స్థాపించిన సత్యసాయి సంస్థలతో సేవలకు రూపం వచ్చిందని తెలిపారు. 'ట్రస్టు ద్వారా దేశ, విదేశాల్లో అనేక సేవలు అందుతున్నాయి. 140 దేశాల్లోని 2 వేల కేంద్రాలకు ఇది విస్తరించిందంటే బాబా సేవలు ఏ పాటివో అర్థం చేసుకోవచ్చు. ఈ రోజుకు కూడా 7.50 లక్షల మంది సేవాదళ్ సభ్యులు ఉన్నందుకు గర్వపడుతున్నాను. 102 సత్యసాయి పాఠశాలల్లో 60 వేల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. రూ.550 కోట్లతో ఏపీ, తెలంగాణ, తమిళనాడుల్లోని 1,600 గ్రామాల్లో 30 లక్షల మందికిపైగా ప్రజలకు తాగునీటిని అందిస్తున్నారు. చెన్నై తాగునీటి పథకం ఆధునికీకరణకు సత్యసాయి రూ.250 కోట్లు ఖర్చు పెట్టారు. ఆయన సేవలను చాటేందుకు రాష్ట్రప్రభుత్వం అధికారికంగా శతజయంత్యుత్సవాలు నిర్వహిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం కూడా ఈ ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని అభినందిస్తున్నాను' అని తెలిపారు. సత్యసాయి సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు బాబా ఇక్కడకు రప్పించారని, వేడుకలకు హాజరైన ప్రతి ఒక్కరినీ అభినందిస్తున్నానన్నారు. మనది వసుధైక కుటుంబం.. ఇది భారతీయులకు మూలం.. సత్యసాయి బోధనల ద్వారా దీనిని నిలబెట్టుకుందామని భక్తులకు పిలుపిచ్చారు.

## ప్రభుత్వాలతో పోటీపడి సేవ చేశారు

**: సత్యసాయికి సీఎం రేవంత్ రెడ్డి నివాళి**

'మానవ సేవే మాధవ సేవ' అనే సూత్రాన్ని కేవలం ప్రవచించడమే కాకుండా, ఆచరణలో చూపి ప్రభుత్వాలతో పోటీపడి ప్రజలకు ఉచిత విద్య, వైద్య సేవలు అందించిన మహనీయుడు శ్రీ సత్యసాయి బాబా అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. పేదలకు కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను, ప్రాణం నిలిపే వైద్య సేవలను అందించి ప్రజల హృదయాల్లో భగవంతుడిగా నిలిచిపోయారని ఆయన అన్నారు.
పుట్టపర్తిలో ఆదివారం జరిగిన శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాబా శత జయంతి వేడుకల్లో పాలుపంచుకోవడం తనకు లభించిన అరుదైన గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. సత్యసాయి జన్మించి నడయాడిన ఈ నేల ఎంతో పవిత్రమైనదని, ప్రపంచ నలుమూలల నుంచి ప్రముఖులు ఈ వేడుకలకు హాజరుకావడమే అందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, త్రిపుర గవర్నర్ ఎన్. ఇంద్రసేనా రెడ్డి తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

ప్రజలలోనే భగవంతుడిని చూసి, ప్రేమతో వారిని గెలుచుకున్న గొప్ప వ్యక్తి సత్యసాయి అని రేవంత్ రెడ్డి అభివర్ణించారు. ఆయన చేసిన నిస్వార్థ సేవలే ఆయన్ను దైవంగా పూజించేలా చేశాయని అన్నారు. బాబా భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన స్ఫూర్తి కోట్లాది మందిలో నేటికీ సజీవంగా ఉందని చెప్పారు. "ప్రేమతో ఏదైనా సాధించవచ్చని బాబా నిరూపించారు. ఆయన ఆత్మ మనందరిలోనూ ఉంది. మీ అందరిలోనూ ఆ స్ఫూర్తి కనిపిస్తోంది" అని ఆయన సభికులను ఉద్దేశించి అన్నారు.
సత్యసాయి ట్రస్ట్ సేవలు కేవలం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కే పరిమితం కాకుండా తమిళనాడు, కర్ణాటకతో పాటు ప్రపంచవ్యాప్తంగా 140 దేశాల్లో విస్తరించడం అభినందనీయమని సీఎం పేర్కొన్నారు. విద్య, వైద్యం, తాగునీరు వంటి కీలక రంగాల్లో ట్రస్ట్ అందిస్తున్న సేవలు ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ప్రత్యేకించి, ఉమ్మడి పాలమూరు (మహబూబ్‌నగర్) జిల్లాలో తీవ్రమైన తాగునీటి సమస్యను పరిష్కరించి ప్రజల దాహార్తిని తీర్చిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.
సత్యసాయి ట్రస్ట్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. తెలంగాణలో ట్రస్ట్ సేవా కార్యక్రమాల విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని విధాలా సంపూర్ణ సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. త్వరలోనే తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తామని ఈ వేదికగా ఆయన కీలక ప్రకటన చేశారు.

# తీవ్ర సంక్షోభంలో రైతులు

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రైతులు తమ పంటలను తామే ట్రాక్టర్లతో దున్నేసుకునే దయనీయ పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.
ఈ మేరకు జగన్ ఒక సుదీర్ఘ ప్రకటన విడుదల చేశారు. "చంద్రబాబు గారూ, మీ దుర్మార్గ పాలనతో రైతుల ఒంటి మీద చొక్కా కూడా లేకుండా చేసి, ఇప్పుడు మళ్లీ వారి కాలర్ ఎగరేసేలా చేస్తామంటూ ప్రగల్భాలు పలకడం సిగ్గుచేటు. రైతుల కష్టాలు, కన్నీళ్లు కనిపించకుండా చేసేందుకే 'రైతన్నా.. మీకోసం' పేరుతో డైవర్షన్ పబ్లిసిటీ స్టంట్లు చేస్తున్నారు. గత 18 నెలల కాలంలో మీరు రైతుల కోసం ఎక్కడ, ఎప్పుడు నిలబడ్డారో చెప్పాలి" అని జగన్ నిలదీశారు.ప్రభుత్వం దుబారా ఖర్చులు చేస్తోందంటూ జగన్ తీవ్రంగా స్పందించారు. "మీరు తిరగడానికి మూడు విమానాలు, ఆరు హెలికాప్టర్లు, మీ విదేశీ పర్యటనలు, రాజకీయ కక్ష సాధింపు కేసుల కోసం లాయర్లకు, మీ పబ్లిసిటీ పిచ్చికి, మీకు డప్పు కొట్టే ఎల్లో మీడియాకు కోట్లాది రూపాయలు తగలేస్తున్నారు గానీ, రైతులను ఆదుకోవడానికి మాత్రం మీకు మనసు రావడం లేదు" అని ఆయన ఆరోపించారు. పది వేల మందితో టెలికాన్ఫరెన్స్ పెట్టామని గొప్పలు చెప్పుకోవడం కాదని, పది మంది కలెక్టర్లకు ఫోన్ చేసి ధరల స్థిరీకరణకు నిధులు కేటాయించి రైతులను ఆదుకోవాలని ఎందుకు ఆదేశించలేకపోయారని ప్రశ్నించారు. ధాన్యం, మొక్కజొన్న, అరటి, కొబ్బరి, పత్తితో పాటు గతంలో కందులు, మినుములు, మిర్చి, పొగాకు, ఉల్లి, మామిడి వంటి పంటల ధరలు దారుణంగా పడిపోయినా ప్రభుత్వంలో చలనం లేదని జగన్ విమర్శించారు. "ఈ 18 నెలల్లో 16 సార్లు ప్రకృతి విపత్తులు వస్తే ఒక్కసారైనా ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చి ఆదుకున్నారా? రైతుల పక్షాన మేము పోరాడితే మాపై ఎదురుదాడి చేస్తూ, అన్యాయంగా కేసులు పెడుతున్నారు. మిర్చి, మామిడి రైతుల విషయంలో చేసిన హడావుడి ప్రకటనలు ఆచరణలో ఏమయ్యాయి?" అని ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వ హయాంలో రైతులకు కల్పించిన భద్రత, భరోసాలను ఈ ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని జగన్ ఆరోపించారు. "ఉచిత పంటల బీమాను రద్దు చేశారు. రైతులకు ఇవ్వాల్సిన రూ.600 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ బకాయిలు ఎప్పుడిస్తారు? ఎన్నికల్లో 'అన్నదాతా సుఖీభవ' కింద ఏటా రూ.20 వేలు ఇస్తామని చెప్పి, రెండేళ్లకు ఇచ్చింది కేవలం రూ.10 వేలు మాత్రమే. ఆర్బీకేలు, ఇ-క్రాప్, పొలం వద్దే పంట కొనుగోలు వంటి వ్యవస్థలన్నీ నాశనం చేశారు. రైతులు ఎరువుల కోసం బ్లాక్ మార్కెట్‌ను ఆశ్రయించే దుస్థితికి తెచ్చారు" అని జగన్ విమర్శించారు.ఈ పరిస్థితుల్లో ప్రభుత్వ మోసాలను, వంచనను, నిర్లక్ష్యాన్ని ప్రశ్నిస్తూ, చంద్రబాబు కాలర్‌తో పాటు ఆయన పార్టీ నేతల కాలర్‌ను పట్టుకోవడానికి రైతులు సిద్ధంగా ఉన్నారనే విషయాన్ని మర్చిపోవద్దని జగన్ తీవ్రంగా హెచ్చరించారు.



## చరిత్ర సృష్టించిన భారత మహిళలు..

(మొదటి పేజీ తరువాయి)

నేపాల్ జట్టు 114 పరుగులు మాత్రమే చేయగలిగింది. అనంతరం 115 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత జట్టు, కేవలం 12.1 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. ఖులా షరీర్ 27 బంతుల్లో 4 ఫోర్లతో అజేయంగా 44 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు.
నవంబర్ 11న ఢిల్లీలో ప్రారంభమైన ఈ టోర్నీలో భారత్, నేపాల్, పాకిస్థాన్, ఆస్ట్రేలియా, శ్రీలంక, అమెరికా జట్లు పాల్గొన్నాయి. సెమీఫైనల్‌లో ఆస్ట్రేలియాపై 9 వికెట్ల తేడాతో గెలిచి భారత్ ఫైనల్‌కు చేరింది. ఈ చారిత్రక విజయం దేశంలో అంధుల క్రికెట్‌కు మరింత గుర్తింపు, ప్రోత్సాహం లభించడానికి మార్గం సుగమం చేస్తుందని క్రీడా విశ్లేషకులు భావిస్తున్నారు.

## నేడు సుప్రీంకోర్టుకు కొత్త సీజే...

**భారత 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్**

భారత న్యాయవ్యవస్థలో ఒక నూతన అధ్యాయానికి తెరలేవనుంది. సుప్రీంకోర్టు 53వ ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)గా జస్టిస్ సూర్యకాంత్ సోమవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ప్రస్తుత సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ఆదివారం పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో, ఆయన స్థానంలో జస్టిస్ సూర్యకాంత్ బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ నియామకానికి సంబంధించిన ప్రక్రియ అక్టోబర్ 30న పూర్తయింది. ఆయన ఈ పదవిలో 2027 ఫిబ్రవరి 9 వరకు, అంటే సుమారు 15 నెలల పాటు కొనసాగుతారు. తన కెరీర్‌లో అనేక చరిత్రాత్మక, సంచలనాత్మక తీర్పులలో భాగస్వామి అయిన జస్టిస్ సూర్యకాంత్ నియామకంపై న్యాయవర్గాల్లో ఆసక్తి నెలకొంది.

**సాధారణ కుటుంబం నుంచి అత్యున్నత స్థాయికి..!**

జస్టిస్ సూర్యకాంత్ 1962 ఫిబ్రవరి 10న హర్యానాలోని హిసార్ జిల్లాకు చెందిన ఒక సాధారణ రైతు కుటుంబంలో జన్మించారు. తన న్యాయవాద వృత్తిని హిసార్ జిల్లా కోర్టులోనే ప్రారంభించి, ఆ తర్వాత పంజాబ్, హర్యానా హైకోర్టులో ప్రాక్టీస్ చేశారు. అంచెలంచెలుగా ఎదుగుతూ 2018లో హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారు. అక్కడి నుంచి సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. రాజ్యాంగపరమైన అంశాలు, పౌర స్వేచ్ఛ, ఎన్నికల సంస్కరణలు, లింగ సమానత్వం వంటి అనేక కీలక కేసుల విచారణలో ఆయన తనదైన ముద్ర వేశారు.

# నేనూ రైతుబిడ్డనే

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు వారికి రాసిన లేఖను కరపత్రం రూపంలో అందించనున్నారు.
కూటమి ప్రభుత్వం వ్యవసాయ రంగానికి, రైతు సంక్షేమానికి అందిస్తున్న.. ఇకపై చేపట్టనున్న చర్యలను ఆయన అందులో ప్రస్తావించారు. కొత్త ఆలోచనలు పంచుకుంటూ, మార్పునకు నాంది పలకడానికి ప్రభుత్వానికి అన్నదాతలందరూ తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో తానూ పాల్గొంటానని సీఎం ప్రకటించిన సంగతి తెలిసిందే. సంక్షిప్తంగా ఆయన లేఖ సారాంశమిదీ..
నేనూ రైతు బిడ్డనే.. రాష్ట్రంలోని ప్రతి కర్షకుడి కష్టం నాకు తెలుసు. మీతో కలిసి నడవడానికి, మీ సమస్యలను పరిష్కరించడానికి, మీకు పూర్తి అండగా ఉంటానని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నా. రాష్ట్ర ఆర్థిక సౌధానికి మూల స్తంభం.. వ్యవసాయ రంగమే. వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, మత్స్య రంగాలు రాష్ట్ర జీఎస్‌డీపీలో 35శాతం వరకు వాటా అందిస్తూ, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ముందుకు నడిపిస్తున్నాయి. 2047 నాటికి ప్రజల తలసరి ఆదాయం రూ.55 లక్షలుగా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇందులో భాగంగా వ్యవసాయం, అనుబంధ రంగాల్లో సగటున ఏడాదికి 15% వృద్ధి రేటు సాధించాలని నిర్దేశించుకున్నాం. రానున్న ఐదేళ్లలో రైతును రాజును చేసేందుకు ఐదు విధానాలతో కార్యాచరణ అమలు చేస్తున్నాం. రాష్ట్రంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించే దిశగా.. అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నాం.సమాజంలో నేడు మారుతున్న ఆహార అలవాట్లకు అనుగుణంగా అన్నదాతలు సాగు పద్ధతులు మార్చుకోవాలి. పంటల మార్పిడి పాటించాలి. రాగులు, జొన్నలు, సజ్జలు, కొర్రలు వంటి వాటికి మళ్లీ డిమాండ్ వచ్చింది. చిరుధాన్యాల సాగు మరింత పెరగాలి. వాతావరణ మార్పులు తట్టుకునే పరిష్కార మార్గంగా ప్రకృతి వ్యవసాయాన్ని పెద్దఎత్తున అవలంబించాలి. సాగుకు టెక్నాలజీ తోడైతే మన రైతులకు తిరుగుండదు. అందుకే అగ్రిటెక్‌ను ప్రోత్సహిస్తున్నాం. ప్రతి రైతుకు ఏపీ ఫార్మర్ రిజిస్ట్రీ పథకంలో 'యూనిక్ ఐడీ'ల నమోదుతో పథకాలు వర్తింపజేస్తున్నాం. ఎస్సీ, ఎస్టీ రైతులకు బిందు సేద్యంపై.. గత ప్రభుత్వం రద్దుచేసిన 100శాతం సబ్సిడీని పునరుద్ధరించాం. ప్రకాశం, రాయలసీమ జిల్లాల్లో పదెకరాలలోపు రైతులకు గత ప్రభుత్వం సబ్సిడీ తగ్గిస్తే.. దాన్ని 90 శాతానికి పెంచాం. యంత్రాలు, టెక్నాలజీ వాడకంతో వ్యవసాయంలో పెట్టుబడి వ్యయం తగ్గుతుంది. వ్యక్తిగతంగా రైతులకు యంత్రాలు సరఫరా చేస్తున్నాం. కిసాన్ డ్రోన్ సేవలు అందిస్తోంది.

# ఏఐ సద్వినియోగానికి ప్రపంచ కూటమి అవసరం

(మొదటి పేజీ తరువాయి)

కేవలం ఆ ర్థిక లావాదేవీలతోనే సాగరాదని పిలుపు నిచ్చా రు. ఈ సందర్భంగా ఆయన ఎఐ ఇతర ఐటి వైపరీత్య లక్షణాల ఆటకట్టుకు అత్యవసరంగా గ్లోబ ల్ కూటమి అవసరం అని కోరారు. టెక్నాలజీ విధానాలు కేవలం జాతీయం దేశాల పరిమితం కాకుండా అవి గ్లోబల్ కావల్సి ఉంటుందన్నారు. వినూత్న ఆవిష్కరణలు కేవలం పరిమితం, కొం దరికే సొంతం కాకుండా అవి బహిరంగ టెక్ వ నరుగా మారాల్సి ఉందని కోరారు. ఇప్పటికే త మ దేశం ఈ విస్తృత విధానంతోనే ముందుకు సాగుతోందని వివరించారు. ఇండియన్ టెక్నాల జీ పర్యావరణ వ్యవస్థ దీనిని అనుసంధానం చే సుకుని ఉందని, ఈ క్రమంలో ప్రజలకు బహుళ ప్రయోజనాలు దక్కుతున్నాయని తెలిపారుఅం తరిక్ష రంగం మొదలుకుని ఎఐ వరకూ డిజిటల్ చెల్లింపుల దాకా ఇదే పంథా ఉందన్నారు. డిజిట ల్ పేమెంట్స్‌లో భారత్ గ్లోబల్ స్థాయిలో అగ్రదశలో ఉందని తెలిపారు. ప్రధానమైన ఖనిజాలు, పనివిధానాలు, ఎఐ ఇతర విషయాలలో అందర కి సరైన న్యాయం, భవిత అనే ఇతివృత్తంతో ఈ సెషన్ జరిగింది. ఎఐ రాకను కాదనలేమం అయి తే ఇది మానవాళికి ఉపయుక్తం అంతకు మించి మేలు చేసేదిగా ఉండాల్సిందే. , దుర్వినియోగం అరికట్టాల్సిందే. ఇందుకు అంతా ఏకాభిప్రాయంతో కట్టడికి తగు వ్యవస్థను ఏర్పాటు చేసుకోవల్సి ఉందని తెలిపారు. ఎఐను కొన్ని నిర్థిష్ట మౌ లిక సూత్రాల పరిధిలోనే వాడుకోవల్సి ఉంటుం ది. సమర్థవంతమైన మానవ పర్యవేక్షణ, డిజైన్‌పరంగా సెఫ్టీ, పారదర్శకత, డీప్ ఫేక్, క్రైమ్, ఉగ్రవాద చర్యలలో దీని వాడకం లేకుండా చూడటం వంటివి అత్యవసరం అని పిలుపు నిచ్చారు. అన్నింటికీ మించి ఎఐతో మానవ సమర్థత , ఫలితం పెరగాల్సిందే. మానవ శక్తి ఇనుమడించాల్సిందే అయితే ఎఐని ఏ విధంగా ఏ స్థాయిలో వాడుకోవల్సిందనే తుది నిర్ణయాధికారం మానవుడిదే అయి ఉండాలి. అది కూడా సమగ్ర గ్లోబల్ కట్టుబాట్ల పరిధిలో ఉండాలని స్పష్టం చేశారు. ఇది ఎఐ కాలం ,ఈ క్రమంలో మన దృక్పథంలో మార్పు అవసరం, ఇప్పటి ఉద్యోగాల అవసరం అనే ఆలోచన క్రమేపీ రేపటి సమర్థవంతమైన అవకాశాల దిశకు మారాల్సి ఉంటుందని. ఉద్యోగ నిర్వహణ నుంచి ఉద్యోగ ఉపాధి సృష్టి దశకు దారితీయాల్సిందే అన్నారు.
ఐరాస భద్రతా మండలి సంస్కరణలు ఇప్పుడు అత్యవసరం, ఐచ్ఛికం కావని ప్రధాని నరేంద్ర మోడీ చెప్పారు. మండలిలో ఇప్పటి భౌగోళిక, సామాజిక ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా మార్పులు చేర్పులు జరగాల్సిందే అన్నారు. దక్షిణిఫ్రికాలో జి 20 సదస్సు నేపథ్యంలోనే జరిగిన ఇండియా బ్రెజిల్ దక్షిణాఫ్రికా (ఐబిఎస్ఎ) దేశాధినేతల సదస్సులో ప్రధాని ప్రసంగించారు. ప్రస్తుత విభజిత, భిన్నాభిప్రాయాల ప్రపంచంలో ఈ వేదిక ప్రత్యామ్నాయ రీతిలో ఐక్యతా, సహకారం, మానవతా సందేశం బలీయంగా విన్పిస్తుందన్నారు. ఈ సదస్సుకు హాజరయిన దక్షిణాఫ్రికా నేత సైరిల్ రమాఫోసా, బ్రెజిల్ అధ్యక్షులు లూలా డా సిల్వాలను ఉద్ధేశించి మాట్లాడుతూ ఐబిఎస్‌ఎను మరింతగా వ్యవస్థీకృతం చేయాల్సి ఉందని పిలుపు నిచ్చారు. మూడు సభ్య దేశాల మధ్య మరింత సహకారం అవసరం అన్నారు. భద్రతా మండలి విస్తృతి ద్వారా ప్రపంచానికి సరైన సందేశం వెలువరించాల్సిన అత్యవసర పరిస్థితి ఉందని ఈ నేపథ్యంలో ఆయన భారత్‌కు మండలిలో చోటు గురించి పరోక్షంగా తమ వాదన విన్పించారు. అంతకు ముందు ప్రధాని మోడీ దక్షిణాఫ్రికా నేత సైరిల్‌తో విడిగా సమావేశం అయ్యారు. భారత్ దక్షిణాఫ్రికా మధ్య స్నేహ బంధాలను పలు కీలక రంగాలలో మరింత పటిష్టం చేసుకోవల్సి ఉందని తెలిపారు. ఇందుకు దక్షిణాఫ్రికా నేత సానుకూలంగా స్పందించారు.

# గ్లోబల్ సమ్మిట్‌కు అంతర్జాతీయ స్థాయి ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

ఉండాలని, ఏ లోటూ రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.
ఈ సదస్సుకు వివిధ దేశాల రాయబారులు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతినిధులు హాజరవుతున్నందున, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. భద్రతా ఏర్పాట్లు అత్యంత కట్టుదిట్టంగా ఉండాలని, పాసులు లేనివారిని ఎట్టి పరిస్థితుల్లోనూ లోపలికి అనుమతించవద్దని సీఎం సూచించారు. వాహనాల పార్కింగ్ కోసం విశాలమైన ఏర్పాట్లు చేయాలని పోలీసులకు దిశానిర్దేశం చేశారు. భద్రతా సిబ్బందికి, మీడియా ప్రతినిధులకు కూడా తగిన సౌకర్యాలు కల్పించాలని తెలిపారు.
ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఈ సదస్సును ఓ పండుగలా నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ప్రభుత్వ విజయాలను ప్రదర్శించేందుకు ఫ్యూచర్ సిటీలో భారీ వేదికను ఏర్పాటు చేయాలన్నారు. సదస్సు మొదటి రోజు (డిసెంబర్ 8న) ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తామని, రెండో రోజు (డిసెంబర్ 9న) తెలంగాణ భవిష్యత్ ప్రణాళికలతో కూడిన 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేస్తామని తెలిపారు.ఈ సదస్సు ద్వారా ప్రపంచ పెట్టుబడిదారులను ఆకర్షించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సీఎం స్పష్టం చేశారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమని, ఆ దిశగా ఈ సదస్సు కీలక పాత్ర పోషించాలని ఆయన అన్నారు.

# భవిష్యత్ సాగుకు ప్రణాళిక.

రైతులతో ప్రత్యక్ష భేటీ.
వ్యవసాయ పథకాల ప్రచారం.
పల్లె వెలుగు నంద్యాల.



నంద్యాల మండలంలో రైతుల అభివృద్ధి లక్ష్యంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రైతన్న మీకోసం కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి ప్రసాద రావు సమర్థవంతంగా ముందుండి నడిపిస్తున్నారు. రైతులకు ఆధునిక సాగు పద్ధతులు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తూ గ్రామస్థాయి పర్యటనలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. 24.11.25 నుంచి 29.11.25 వరకు రైతు కుటుంబాలను ప్రత్యక్షంగా కలిసి పంటల వివరాలు, సాగు విధానాలను అధ్యయనం చేసి భవిష్యత్ వ్యవసాయానికి దిశానిర్దేశం చేయనున్నట్లు ప్రసాద రావు స్పష్టం చేశారు. సేకరించిన సమాచారంతో రబీ 2025, ఖరీఫ్ 2026, రబీ 2026 ప్రణాళికలను సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపనున్నట్లు వెల్లడించారు. కావున మండలంలోని రైతు సోదరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కార్యక్రమంలో చురుకుగా పాల్గొని పూర్తి సహకారం అందించాలని మండల వ్యవసాయ అధికారి ప్రసాద రావు కోరారు.

## ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలు

ఆలూరు మండల కేంద్రంలో 50వ ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలు.
ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు.
ఆదోని పల్లె వెలుగు నవంబర్ 23



ఆలూరు మండల కేంద్రంలో డిసెంబర్ 04,05, తేదీల్లో జరుగుతున్న ఎస్ఎఫ్ఐ 50వ జిల్లా మహాసభల జయప్రదం చేయాలని ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఆదోని పట్టణంలో సిఐటియు కార్యాలయంలో జిల్లా మహాసభల సంబంధించిన పోస్టర్లను విడుదల చేయడం జరిగింది.

## ఫ్యూచర్ కిడ్స్ పాఠశాలలో ఘనంగా సత్యసాయి శతజయంతి వేడుకలు



- ముఖ్య అతిథిగా హాజరైన పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి
- బాబా చిత్రపటానికి భక్తిశ్రద్ధలతో నివాళులు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో :

కల్లూరు అర్బన్ 26వ వార్డు తారకరామ నగర్‌లోని "ఫ్యూచర్ కిడ్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్" ఆధ్వర్యంలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి (100వ పుట్టినరోజు) వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాణ్యం శాసనసభ్యురాలు శ్రీమతి గౌరు చరిత రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సత్యసాయి బాబా భారీ చిత్రపటానికి ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి భక్తిశ్రద్ధలతో నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, విద్యార్థులకు చిన్ననాటి నుండే చదువుతో పాటు మానవీయ విలువలు, సేవా భావం నేర్పించడంలో సత్యసాయి బాబా బోధనలు ఎంతో ఆదర్శనీయమని పేర్కొన్నారు. బాబా చూపిన మార్గంలో నడవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల ఎంఈవో శ్రీనివాసులు, పాఠశాల కరెస్పాండెంట్ ఆసిఫ్ జహాన్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పవిత్ర కార్తీక పూజలో పాల్గొన్న ఉమాపతి నాయుడు



మండలంలోని బల్లేకల్లు
దనాపురం గ్రామంలో పవిత్ర కార్తీక పూజల్లో పాల్గొని ప్రత్యేక పూజలు.
ఆదోని పల్లె వెలుగు నవంబర్ 23:

ఈరోజు ఆదోని మండలంలోని బల్లేకల్లు గ్రామంలో వెలసిన శ్రీ తిమ్మప్ప వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో, పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఆదోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ?కార్తీక మాసం సందర్భంగా స్వామివారిని దర్శించుకున్న ఉమాపతి నాయుడు, ఆలయంలో విశేష అర్చనలు జరిపించారు. అంతకుముందు, గ్రామానికి చేరుకున్న ఆయనకు బల్లేకల్లు గ్రామ నాయకులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు మరియు గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఘన స్వాగతం పలికారు. ?ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల కమీషనర్ పని తీరు మారాలి.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

భారత ఎన్నికల కమిషన్ పనితీరు–ప్రజాస్వామ్యంపై దాని ప్రభావం అనే అంశం పైన ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక మరియు నంద్యాల పట్టణ ప్రజా సంఘాల యువజన విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో స్థానిక వివేకానంద ఆడిటోరియం నందు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుమల్ల రహీమ్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జ దశరథరెడ్డి , మాజీ ఉర్దూ అకాడమి ఛైర్మన్ డాక్టర్ నౌమాన్ , ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణారెడ్డి , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కౌతరపు ప్రసాద్, జై భారత్ ఉద్యమ సంస్థ జాతీయ కార్యదర్శి లోక్ నాథ్, మాజీ కౌన్సిలర్ న్యాయవాది శంకరయ్య , జమాతే ఇస్లామి హింద్ నంద్యాల అధ్యక్షులు సమద్, హాజరై ప్రజాస్వామ్యంలో ఎలక్షన్ కమిషన్ పనితీరు పైన ప్రజలకు అవగాహన కల్పించారు. దేశములో జరుగుతున్నా స్పెషల్ ఇంటెన్సివ్ రివిషన్ ఎస్ ఐ ఆర్ పై పలువురు అభ్యంతరలు తెలిపారు. పరదర్శక ఎన్నికలు, ప్రజలకోసం పాలన ప్రజా ప్రభుత్వాల









భాధ్యత అని పునరుధఘటించారు. ఈ విషయాలపై ప్రజా స్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక గ్రామాన, వాడ వాడల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తుందని దాని ద్వారా పౌరులందరు ఈ విషయం పై చైతన్య పరిచి ప్రశ్నించే లా పని చేస్తుందని చెప్పారు. ఓటు కకార్డు కు ఆధార్ లింకు చేయాలని కోరారు. వి వి పాడ్ లో కనిపించే మన ఓటు స్లిప్పు మన చేతితో బ్యాలెట్ బాక్స్ లో వేసేలా నిభదనలు మార్పు చెయ్యాలని అవసరం అయితే ప్రశ్నించిన ప్రతి అభ్యర్థి **వి వి పాడ్ స్లిప్పులను లెక్కించేలా నిభదనలు మార్చాలి.** ప్రజలకు జవాబుదారి గా ఉండవలసిన ఎన్నికల కమిషన్ ఒంటెద్దు పోకడల పని తీరు మార్చుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో 130 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న వ్యాపారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు, ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక జిల్లా కార్యదర్శి సత్యనారాయణ క్రిస్టియన్ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నెం జానయ్య, సభ్యులు సురేష్, మోహన్ బాబు,యేసు రాజు, జూన్ పాల్,వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు మస్తాన్ వలి, బహుజన సమాజ్ పార్టీ నంద్యాల నియోజకవర్గం అధ్యక్షులు శ్రీను నాయక్,, ముస్లిం హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కరిబాటే మహబూబ్ బాషా,కూరగాయల మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షులు హర్షద్,ఐక్య వేదిక సభ్యులు, నబి రసూల్, చంద్ర పాల్, సంజీవ రాజు, చాబోలు ఆరిఫ్, శివరామి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బొల్లవరంలో శ్రీ ఈశ్వరమ్మ అవ్వ 27వ ఆరాధన మహోత్సవాలు

- భారీ ఎత్తున ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీ
- అంతర్రాష్ట్ర స్థాయి బండలాగుడు పోటీలు, అన్నదానం
- రాత్రికి 'పంచమాంకం' నాటక ప్రదర్శన

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

కల్లూరు మండలం బొల్లవరం గ్రామంలో సోమవారం నాడు శ్రీశ్రీశ్రీ ఈశ్వరమ్మ అవ్వగారి 27వ ఆరాధన ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు పి.వి.రమణ రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉత్సవాల వివరాలను వెల్లడించారు. మార్గశిర శుద్ధ చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ వేడుకలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

పూజా కార్యక్రమాల వివరాలు:

సోమవారం ఉదయం 8:00 గంటలకు గణపతి ప్రార్థన, గురు ప్రార్థన, విశేష అభిషేకంతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. ఉదయం 8:30 గంటలకు బిందె సేవ, 9:30 గంటలకు ఆరాధన, విశేష ద్రవ్యములతో అభిషేకం, అర్చన, మంగళహారతి, తీర్థప్రసాద వితరణ ఉంటాయి. మధ్యాహ్నం 1:00 గంటకు భక్తులకు అన్నప్రసాద వితరణ జరుగుతుంది. సాయంత్రం 6:00 గంటలకు ప్రభోత్సవం, నందికోల సేవ, రాత్రి



9:00 గంటలకు "పంచమాంకం" ఉచిత నాటక ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

భారీ బండలాగుడు పోటీలు:

ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం 8:00 గంటలకు అంతర్రాష్ట్ర స్థాయి న్యూ క్యాటగిరి విభాగం ఆధ్వర్యంలో బండలాగుడు పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీలకు ఎంట్రీ ఫీజు రూ.600/- గా నిర్ణయించారు. విజేతలకు దాతల సహకారంతో క్రింది బహుమతులు అందజేయనున్నారు:

మొదటి బహుమతి: రూ. 50,000/- (దాత: కాంపౌండర్ బోయ లక్ష్మయ్య, చెట్లమల్లాపురం).

రెండవ బహుమతి: రూ. 20,000/- (దాత: ఎన్. రమణారెడ్డి, బొల్లవరం) మరియు రూ. 20,000/- (దాత: వై. సుబ్రమణ్యం, రిటైర్డ్ ఏ.డి.ఈ, అనుగొండ).

మూడవ బహుమతి: చెట్లమల్లాపురం ఎర్రమల (రూ. 10,000), చిన్నటేకూరు కుర్వ లద్దు రాముడు (రూ. 10,000), చెట్లమల్లాపురం మాల గౌరయ్య (రూ. 10,000).

నాల్గవ బహుమతి: రూ. 20,000/- (దాత: మోహన్ రెడ్డి, నాయకల్లు).

లి ఐదవ బహుమతి: రూ. 5,000/- (దాత: ఆంజనేయులు, నాయకల్లు) మరియు రూ. 5,000/- (దాత: లక్ష్మమ్మ, చెట్లమల్లాపురం).

లి ఆరవ బహుమతి: రూ. 5,000/- (దాత: కుర్వ సిద్దమ్మ మునుమదు మద్దిలేటి, చిన్నటేకూరు).పోటీల్లో పాల్గొనే వారికి నిబంధనలు వర్తిస్తాయని, ఇతర వివరాలకు సల్మాన్ రాజు (79971 65419), ఎన్. రమణారెడ్డి (99639 23563) లను సంప్రదించాలని కోరారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# కార్యకర్తల కుటుంబాలకుధీమా జనసేన

-మమ్మెలేరి మల్లయ్య
ఆళ్లగడ్డ జనసేన పార్టీ నాయకుడు
దొర్నిపాడునవంబర్ 23 పల్లె వెలుగు న్యూస్

జనసేన పార్టీలో సభ్యత్వం తీసుకొని క్రియాశీలక సభ్యునిగా ఉన్న ప్రతి జన సైనికుడు ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబాలకు ధీమాగా జనసేన భీమ అని ఆళ్లగడ్డ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు మైలేరి మల్లయ్య అన్నారు ,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఈ రోజు తాడేపల్లి అన్నపూర్ణ కన్వెన్షన్ హాల్ నందు ఆళ్ళగడ్డ నియోజకవర్గం, దొర్నిపాడు మండలంలోని %జో%.గోవిందిన్నె గ్రామానికి చెందిన జమ్మి చిట్టిబాబు ప్రమాదంలో మరణించారు, ఆయన కుటుంబానికి జనసేన పార్టీ తరఫున 5 లక్షల ఆర్థిక సాయం చెక్కును అందించిన జనసేన పార్టీ



రాష్ట్ర ప్రధానకార్యదర్శి %a మీజా% శ్రీ కొణిదెల నాగబాబు, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి %a% రాష్ట్ర %మీబీజు% చైర్మన్ శ్రీ తమ్మిరెడ్డి శివశంకర్ చేతుల మీదుగా ఐదు లక్షల చెక్కును అందజేసినట్లు ఆయన తెలిపారు,రాష్ట్ర వ్యాప్తంగా ప్రమాదంలో 220 కుటుంబాలకు,

ఒక్కో కుటుంబానికి 5 లక్షల చొప్పున 11 కోట్ల రూపాయల చెక్కులు లను అందజేసినట్లు ఆయన తెలిపారుఈ సందర్భంగా చిట్టిబాబు తల్లి వెంకట లక్ష్మీ మాట్లాడుతూమా కుటుంబానికి జనసేన పార్టీ తరపున ఆర్థిక సాయం అందించిన శ్రీ పవన్ కళ్యాణ్ రుణం తీర్చుకోలేనిది అన్నారు,ఆయన వెంటే ఉంటి పార్టీ అభివృద్ధికివిజయానికి కృషి చేస్తామన్నారు,మాకు ఈ సహాయం రావడానికి కృషి చేసిన ఉమ్మడి కర్నూలు జిల్లా జనసేన పార్టీ కోఆర్డినేటర్ చింతా సురేష్ బాబు అదేవిధంగా ఆళ్ళగడ్డ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త మైలేరి మల్లయ్య వాలంటరీ సంకటి మద్దిలేటి యాదవ్ ఆళ్లగడ్డ జనసేన %ం% కోఆర్డినేటర్ మామిళ్ళ సుధాకర్ లకు ధన్యవాదాలు తెలిపారు.

# చెరువుకట్ట గంగమ్మకు వడిబియ్యం సమర్పించిన మహిళలు

చాగలమర్రి . పల్లె వెలుగు

నంద్యాల జిల్లా మండల కేంద్రమైన చాగలమర్రి పట్టణంలో చెరువుకట్ట గంగమ్మకు ఉభయధారులు మేకల నాగరాజు సతీమణి నాగలక్ష్మి కుమారుడు యతేంద్ర కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో శ్రీ శివ గంగా భవాని ఆలయం నుంచి పూజ సామాగ్రి పురవీధులగుండా తీసుకెళ్లి అమ్మవారికి వడిబియ్యం , సారె సమర్పించారు.ఆలయ అర్చకులు ఆవుల లక్ష్మయ్య ఆధ్వర్యములో అమ్మవారికి దశ హారతులు ఇచ్చారు.మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.పూజ అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు. దాదాపుగా 150 మందికిపైగా భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ శివ గంగా భవాని దేవి ఆలయం అర్చకులు మేకల నాగరాజు సతీమణి మేకల నాగలక్ష్మి కుమారుడు యథేంద్ర , కుమార్తె శ్రావణి , బింగుమళ్ళ మురళీకృష్ణ





సతీమణి వరలక్ష్మి , మిట్టా అనిత , మిట్టా గీతాభవాని , చాగలమర్రి మండల సంయోజిత కన్వీనర్ ఎల్లంపల్లె వెంకటలక్ష్మి , వీరందెడ్డి అన్నపూర్ణమ్మ , గంగాభవాని , నాగి శ్రీవిద్య , వెంకట లక్ష్మమ్మ ,శ్యామ్ రెడ్డి ధనలక్ష్మి , సుశీల , హేమలత , స్వర్ణలత , తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సాంస్కృతిక ఉత్సవాల్లో మాదాసు లక్ష్మీనారాయణకు ఘన సన్మానం




**భూపాలపల్లి నవంబర్ 23 పల్లె వెలుగు ప్రతినిధి:**

ఎన్టీఆర్ జిల్లా అధికారుల సహాయ సహకారాలతో కోహాన్స్ సౌజన్యంతో ఆంధ్ర రాష్ట్ర సృజనాత్మకత సంస్కృతి సమితి, మల్లెతీగ సాహిత్య సేవా సంస్థ నిర్వహించిన జాతీయ సాంస్కృతిక ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన కవి సమ్మేళనంలో గణపురం మండలం కేంద్రానికి చెందిన మాదాసు లక్ష్మీనారాయణ గౌడ్ ను ఘనంగా సన్మానించారు. నవంబర్ 22 శనివారం విజయవాడ లోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరిగిన ఉత్సవ వేదిక పై మాదాసు లక్ష్మీనారాయణ 'కృత్రిమ మేధ'శీర్షికతో కవితా పఠనం చేసి ఆహుతులను ఆకర్షించి అభినందనలు పొందారు.వేదికపై నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షులు కళారత్న బిక్కి కృష్ణ , క్రిష్ణా జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి డా.జి.వి.పూర్ణచంద్, విమల సాహితీ వ్యవస్థాపకులు ప్రముఖ కవి జెల్ది విద్యాధరరావు మల్లెతీగ సంపాదకులు కలిమిశ్రీ చేతులమీదుగా ఈ సన్మానాన్ని పొందారు.

## హెల్మెట్ వాడకంపై అవగాహన

**కర్నూల్ తాలూకా సిఐ తేజా మూర్తి**

**కర్నూలు పల్లెవెలుగు క్రైమ్**



వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడంతో చాలా మంది రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతున్నారని, హెల్మెట్ ధరించి వాహనాలు నడపటం వలన ఒక రక్షణ కవచంలా ఉపయోగపడుతుందని కర్నూల్ తాలూకా సిఐ తేజా మూర్తి అన్నారు. కర్నూల్ తాలూకా పోలీస్ స్టేషన్ వద్ద ఆదివారం ఆయన వాహనదారులకు హెల్మెట్ వాడకం వలన కలిగే ప్రయోజనాలను వాహనదారులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి తమ విలువైన ప్రాణాలు కాపాడుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కర్నూల్ తాలూకా సిఐ తో పాటు ఎస్ఐ రామాంజనేయులు ఉన్నారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్**

**కర్నూలు పల్లెవెలుగు క్రైమ్ :**



ఉపయోగించి కొంతమంది నేరగాళ్లు అక్రమ లావాదేవీలు చేయిస్తున్న ఘటనలు పెరుగుతున్నాయని సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదివారం తెలిపారు. కొంతమంది వ్యక్తులు తెలియని వ్యక్తులను ఉపయోగించి

లో డబ్బు జమ చేయండి,""ఈ నంబర్‌కు ద్వారా పంపండి,"

"కమిషన్ ఇస్తాం,"అంటూ ప్రజలను మోసాలకు గురి చేస్తున్నారు.

జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ సూచనలు:తెలియని వ్యక్తులచే డబ్బులను లో డిపాజిట్ చేయవద్దు.లి తెలియని వ్యక్తుల కోసంద్వారా డబ్బు పంపవద్దు.లి ఇవి మనీ లాండరింగ్ సైబర్ నేరాలకు సంబంధించిన అక్రమ చర్యలు.పాల్గొనే వ్యక్తి కూడా నేరానికి సహకరించినట్లు పరిగణించబడతారు.లి ఏ అనుమానాస్పద లావాదేవీలు గమనించినా వెంటనే?? 1930 %జఎవతీ జతీఱఎవ ఎవశ్రీజూశ్రీఱఅవ% లేదాసమీప పోలీస్ స్టేషన్ ను సంప్రదించండి.ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే సైబర్ క్రైమ్ 1930 హెల్ప్ లైన్ నంబర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. అదేవిధంగా%షషష.ఎఎవతీఎతీఱఎవ.స్త్రశీఙ.ఱఅ% లో ఫిర్యాదు చేయాలని, ఈ తరహా మోసాల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ విజ్ఞప్తి చేశారు.

## రక్తం దానం చేసి.. ప్రాణదాతలు కండి..

**కోసిగి, నవంబర్ - 23 (పల్లెవెలుగు):**



జీవన్ అనే అబ్బాయికి గుండె ఆపరేషన్ కోసం అత్యవసరంగా ఏం రక్తం గ్రూపు అవసరం వచ్చింది. ఈ విషయం తెలుసుకున్నా జంపాపురం గ్రామానికి చెందినా శ్రీ బసవేశ్వర స్వామి సేవా సమితి సభ్యులు బి. తిమ్మోతి అనే యువకుడు రక్త దాత కర్నూలు కిమ్స్ ఆసుపత్రిలో వెళ్లి జీవన్ అనే అబ్బాయికి రక్తదానం చేసి ప్రాణదాత అయ్యారు. శ్రీ బసవేశ్వర స్వామి సేవ సమితి సభ్యులు ఇప్పటి వరకు 110 మందికి పైగా రక్తదానం చేశారు అని ఆర్గనైజేషన్ మన్యం శివశంకర్ తెలిపారు. గ్రామాలలో యువకుల రక్తదానం చేయుటకు యువకుల ముందుకు రావాలని అదేవిధంగా 9440981182, 8985129036, 9666953539 రక్తం అవసరమైన వారు పై నెంబరు సంప్రదించాలని వారు కోరారు.

# ఆదోని జిల్లా సాధించేవరకు పోరాడుతాం

**వైకాపా రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి**

**ప్రతి 50,000 జనాభాకు ఒక మండలాన్ని ఏర్పాటు చేయాలి**

**పెద్ద హరివాణం మండల సాధన కమిటీకి పూర్తి మద్దతు తెలిపిన సురేందర్ రెడ్డి**





ఆదోని పల్లె వెలుగు నవంబర్ 23:

ఆదోని జిల్లా కేంద్రంగా మరియు పెద్ద హరివాణం గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని, పెద్ద హరివాణం గ్రామ, మండల సాధన కమిటీ వారు, 8 రోజుల నుండి రిలే నిరాహార దీక్షలు చేపడుతున్న సందర్భంగా, విషయం తెలుసుకున్న వైకాపా రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి ఆదోని చేరుకొని దీక్ష శిబిరాన్ని సందర్శించి తన పూర్తి సంఘీభావన్ని తెలియజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదోని జిల్లా అయితే ఐదు నియోజకవర్గాలు అభివృద్ధి చెందుతాయని ఆదోని కేంద్రంగా ఆదోని ప్రాంతాన్ని నాలుగు మండలాలుగా విభజించినట్లయితే పరిపాలన సౌలభ్యం సులభతరం అవుతుందని, విద్యా వైద్యం కోసం ఆదోని డివిజన్ ప్రజలు బళ్లారి కర్నూలు ప్రాంతాలకు విద్య వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్తున్నారని వాణిజ్యపరంగా రైతులకు కూడా జిల్లా కేంద్రానికి దాదాపు 150 కిలోమీటర్లు వెళ్లడం ఇబ్బందిగా మారిందని, ఆదోని జిల్లా చేస్తే ఈ ఐదు నియోజకవర్గాలు కూడా అభివృద్ధి చెందుతాయని ఆదోని జిల్లా అయ్యేంతవరకు అన్ని పార్టీలు ఏకమై జిల్లా సాధిస్తామని తెలియజేశారు, కావున ఏది ఏమైనా ఆదోని రెవెన్యూ డివిజన్ వెనుకబడిన ప్రాంతం కాబట్టి కచ్చితంగా ఆదోని జిల్లా ప్రకటించేంతవరకు కూడా, అలాగే హొలగుంద మండలంలోని యం.డి హళ్లి, పెద్ద గోనెహాలు, ఇంగళదహాల్, మరియు గజ్జహళ్లి గ్రామస్తుల కోరిక మేరకు ఆ గ్రామాలను కలుపుకొని పెద్ద హరివాణం గ్రామాన్ని మండలంగా ప్రకటించేంతవరకు కూడా పోరాటాలు చేస్తున్న వారికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని, ఈ కూటమి ప్రభుత్వంలో ఏ విధమైన స్పందన రాకుంటే ప్రత్యక్షంగా ఆలూరు నియోజకవర్గం నుండి కూడా దశలవారీగా దీక్ష శిబిరాల్లో పాల్గొని ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని, ప్రభుత్వాన్ని హెచ్చరించారు,ఈ ఆదోని జిల్లా అనేది ఏ పార్టీకి సంబంధించినది కాదని, జెండాలు ఏవైనా,సంఘాలు ఏ వైనా మన అజెండా ఆదోని జిల్లా మాత్రమే, అని ప్రతి ఒక్కరూ గ్రహించాలని, మన ఆదోని అభివృద్ధి కొరకు అందరూ ప్రతిపక్ష నాయకులు మరియు పాలకులు అందరూ గళము విప్పాలని, జిల్లా సాధించాలని ఈ సందర్భంగా ఆయన ఆదోని డివిజన్ ప్రజలకు పిలుపునిచ్చారు.

# శ్రీ భీమలింగేశ్వర స్వామి (మూలమఠం) దేవస్థానం పాలకమండలి చైర్మన్‌గా పసుపులేటి నారాయణ ప్రమాణ స్వీకారం.

### దేవస్థానం అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తాం - మంత్రి ఎన్ఎండి ఫరూక్.

**పల్లె వెలుగు నంద్యాల బ్యూరో.**





నంద్యాల నియోజకవర్గానికి ఆధ్యాత్మిక కేంద్రమైన, చారిత్రక శ్రీ భీమలింగేశ్వర స్వామి (మూలమఠం) దేవస్థానం పాలకమండలి చైర్మన్‌గా పసుపులేటి నారాయణ నేడు వేద పండితుల ఆశీర్వచనాల మధ్య, శుభ ముహూర్తంలో ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, ప్రముఖ న్యాయవాది టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామచంద్రరావు హాజరయ్యారు అనంతరం నూతన చైర్మన్ పసుపులేటి నారాయణ కు , సభ్యులకు అభినందనలు తెలియజేశారు.

ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ పవిత్రమైన శ్రీ భీమలింగేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున నా పూర్తి సహకారం, తోడ్పాటు ఎల్లప్పుడూ ఉంటుంది. నూతన పాలకమండలి చైర్మన్ పసుపులేటి నారాయణ నాయకత్వంలో దేవస్థానంలో భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఆశిస్తున్నానని అన్నారు. ధర్మ పరిరక్షణకు, ఆలయ సంస్కృతిని కాపాడటానికి అందరం కృషి చేయాలన్నారు

నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ పసుపులేటి నారాయణ కి ప్రజల్లో మంచి అభిమానం ఉందని, ఆయన నాయకత్వంలో ఆలయానికి నూతన వైభవం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

నూతన చైర్మన్ పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం చైర్మన్ పసుపులేటి నారాయణ మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి కి మరియు మంత్రి ఎన్ఎండి ఫరూక్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. "భక్తుల సౌకర్యార్థం దేవస్థానంలో మౌలిక వసతులను యుద్ధ ప్రాతిపదికన మెరుగుపరుస్తాము. భీమలింగేశ్వర స్వామి వారి ఆశీస్సులతో ఆలయ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను," అని అన్నారు.



ఈ కార్యక్రమంలో పాణ్యం రామయ్య , కౌన్సిలర్ కండే శ్యామ్ సుందర్ లాల్, ప్రముఖ పారిశ్రామికవేత రాజారాం, జిల్లెల్ల శ్రీరాములు, చలం బాబు , కామిని మల్లికార్జున , చిన్నంశెట్టి శ్రీనివాసులు , మిద్దె ఉసేని మరియు పాలకమండలి సభ్యులు, ఆలయ అధికారులు, స్థానిక ప్రముఖులు మరియు వేలాది మంది ప్రజలు పాల్గొన్నారు.

# అటవీ సంరక్షణ అందరి బాధ్యత

## -డిసెంబర్ నుండి పులుల గణన

**ఫారెస్ట్ కన్సర్వేటర్ విజయకుమార్**



బండి ఆత్మకూరు పల్లె వెలుగు నవంబర్ 23 : అటవీ సంరక్షణ అందరి బాధ్యత అని ఫారెస్ట్ కన్జర్వేటర్ విజయకుమార్ పేర్కొన్నారు. ఆదివారం బండి ఆత్మకూరు అటవీ క్షేత్ర అధికారి కార్యాలయాన్ని కన్సర్వేటర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ లో 83 పులులు ఉన్నాయని చెప్పారు డిసెంబర్ 1 నుండి 8వ తేదీ వరకు పులులకు సంబంధించి గణన జరుగుతుందని పేర్కొన్నారు వన్యప్రాణులను హింసించడం తోపాటు వాటిని వేటాడినా,వన్య ప్రాణుల మాంసం అమ్మినా, కొన్నా అటవీ చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి రిమాండ్ కు పంపిస్తామని, జైలు శిక్షలతో పాటు జరిమానాలు విధించి కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. అడవులను సంరక్షించేందుకు ప్రజలకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అటవీ భూములను అన్యాక్రాంతం చేసుకుంటే సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఆక్రమణదారుల భరతం పడతామని హెచ్చరించారు. అనంతరం జాగుల్ బేస్ క్యాంపు నందు అడవి సిబ్బందితో కలిసి కన్సర్వేటర్ తనిఖీ చేశారు ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నాసిర్ జా, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు నాగరాజు, కాసిం నాయక్,ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారు

### ఘనంగా బొడ్డురాయి ప్రతిష్ట వేడుకలు.

**రుద్రవరం.పల్లె వెలుగు :**



మండలంలోని చిలకలూరు గ్రామంలో ఆదివారం బొడ్డు రాయి ప్రతిష్ట వేడుకలు ఘనంగా జరిగాయి. ఎన్నో సంవత్సరాల క్రితం గ్రామంలోని రస్తాలో ఏర్పాటు చేసిన బొడ్డు రాయి పూర్తిగా దెబ్బ తినడంతో ఆ రాయిని తొలగించి కొత్తగా బొడ్డు రాయిని గ్రామస్తులు ఏర్పాటు చేశారు. మంగళ వాయిద్యాలతో బొడ్డు రాయిని ఊరేగింపు చేసి పండితుల మంత్రోచ్చరణ ల మధ్య బొడ్డురాయి ప్రతిష్ట వేడుకలు నిర్వహించారు. పునర్ ప్రతిష్ట వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై మహమ్మద్ రఫీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## శాంతి - భద్రతలకు బంగంకలిగిస్తే చర్యలు తప్పు.



కోసిగి, నవంబర్ - 23 (పల్లెవెలుగు):

మండల పరిధిలోని రౌడీ షీటర్లుకు కోసిగి పోలీస్ స్టేషన్ వద్ద, కోసిగి సర్కిల్ సిఐ బిఏ మంజునాథ్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత వ్యక్తులకు సామాజిక శాంతి భద్రతల ప్రాముఖ్యతను వివరించి, గ్రామాల్లో కలహాలు, విభేదాలు, గొడవలు లేదా ప్రజలకు ఇబ్బంది కలిగించే ఏవైనా అవాంఛనీయ సంఘటనల్లో పాల్గొనకూడదని స్పష్టంగా సూచించారు. కౌన్సెలింగ్ సందర్భంగా చట్టపరమైన బాధ్యతలను వారికి వివరించి, భవిష్యత్తులో ఎలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలు చేయకుండా జాగ్రత్త పడాలని సూచించాము. సమాజ శాంతి%-%భద్రతలను భంగపరచే చర్యలు చేపట్టినా, ప్రేరేపించినా, గుంపుల గొడవల్లో పాల్గొన్నా లేదా ప్రజలలో భయాందోళనలు కలిగించే చర్యలకు పాల్పడినా, వారిపై తప్పనిసరిగా కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి వ్యక్తి సమాజంలో బాధ్యతాయుతంగా, చట్టపరంగా, శాంతియుతంగా జీవించాలని, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజల భద్రత కోసం కృషి చేస్తుందని కూడా వారికి తెలిపారు.

## రుద్రవరంలోని మండల పరిషత్ కార్యాలయంలో పుట్టపర్తి సత్యసాయిబాబా శత జయంతి వేడుకలు...



రుద్రవరం.పల్లె వెలుగు :

రుద్రవరంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం పుట్టపర్తి సత్యసాయిబాబా శత జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా మార్కెటింగ్ అధికారి,మండల స్పెషల్ ఆఫీసర్ ఎస్ రహిమాన్,తహసిల్దార్ ధోని ఆల్ఫ్రెడ్, హాజరయ్యారు. ఈ సందర్భంగా పుట్టపర్తి సత్యసాయిబాబా చిత్రపటానికి వారు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పుట్టపర్తి సత్య సాయిబాబా శతజయంతి వేడుకలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారి సుబ్రహ్మణ్యం, సీనియర్ అసిస్టెంట్ షద్రక్ బాబు, వీఆర్వో అంకాలయ్య, వీఆర్ఏలు భాస్కర్, నరసింహ, హుస్సేన్, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

## టి లింగందిన్నె గ్రామంలో కోటి సంతకాల సేకరణ.



రుద్రవరం.పల్లె వెలుగు :

మండలంలోని టి లింగం దిన్నె గ్రామంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం వైయస్సార్సీపి యువ నాయకుడు హరి నారాయణ ఆధ్వర్యంలో కోటి సంతకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ సిపి యువ నాయకుడు హరి నారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తూ ఉండడంతో వెంటనే ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ప్రజల మద్దతు కోరుతూ ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రీజేంద్రారెడ్డి ఆదేశాల మేరకు కోటి సంతకాల సేకరణ నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి నాయకులు సింగతల మోహన్ రెడ్డి, నంద్యాల శేఖర్ రెడ్డి, వెంకటసుబ్బయ్య, సుబ్బారెడ్డి, రాముడు, భాష ,మనోహర్ రెడ్డి, చుక్క శీను, ఈశ్వర్ రెడ్డి, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉరివేసుకొని వ్యక్తి మృతి.

మహానంది, పల్లె వెలుగు :



మహానంది మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన సున్నం మహేష్ (50) అనే వ్యక్తి ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు మహానంది ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన తెలిపిన విరాల మేరకు.. మహేష్ అనే వ్యక్తి ట్రాక్టర్ డ్రైవర్ గా పని చేస్తూ జీవనం సాగించేవారు అన్నారు. అనారోగ్యం కారణంగా ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్కు ఉరివేసుకుని ఆత్మహత్యకి పాల్పడినట్లు తెలిపారు. వెంటనే కుటుంబ సభ్యులు నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా,అప్పటికే మృతి చెందినట్లుగా వైద్యులు నిర్ధారించారన్నారు.మృతుని భార్య ఈశ్వరమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు

భూపాలపల్లి నవంబర్ 23 పల్లె వెలుగు ప్రతినిధి:

మహిళల ఆర్థికాభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు.ఆదివారం కాటారం మండల కేంద్రంలోని బిఎల్ఎన్ గార్డెన్స్ లో ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా మంథని నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన మహిళ స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలను ఆయన పంపిణీ చేస్తున్నామని తెలిపారు. దేశ ఉక్కు మహిళగా పేరు తెచ్చుకున్న శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇందిరా మహిళ శక్తి చీరలు పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. ఈకార్యక్రమం ద్వారా మహిళల గౌరవం కాపాడే విధంగా నాణ్యమైన చీరలు అందిస్తున్నామన్నారు.ఆడబిడ్డలకు చీర సారె ఇచ్చి గౌరవించుకోవడం తెలంగాణ సాంప్రదాయమని కాబట్టి ప్రభుత్వం మహిళలకు ఇందిరా మహిళా శక్తి ద్వారా చీరలు అందిస్తుందని అన్నారు.మహిళలు వృద్ధిలోకి రావాలనే లక్ష్యంతో ప్రభుత్వం మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చిందని

మహిళలు సంతోషంగా ఉంటే వారి కుటుంబం తద్వారా రాష్ట్రం కూడా సంతోషంగా ఉంటుందని తెలిపారు. మహిళల వృద్ధికి తోడ్పాటు అందించేందుకు మహిళ శక్తి కార్యక్రమం ద్వారా వడ్డీ లేని రుణాలు, పెట్రోల్ బంకులు, బస్సులు, మహిళా సమాఖ్య సభ్యులకు ఇందిరమ్మ ఇళ్లు, పాడి పరిశ్రమలు, మహిళా శక్తి క్యాంటీ లు, వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రాలు ఏర్పాటు ద్వారా వ్యాపారంలో మెలకువలు చేస్తున్నామని అన్నారు.





మహిళ చేతిలో రూపాయి ఉంటే పొదుపు పెరుగుతుందని ఇతరులకు అప్పులు ఇచ్చే స్థాయిలో మహిళలు ఆర్థికంగా ఎదగాలని ముఖ్య మంత్రి ఏ రేవంత్ రెడ్డి లక్ష్యమని అన్నారు. ఇందిరా మహిళ శక్తి చీరలు జిల్లా కలెక్టర్ నేతృత్వంలో మహిళ సమాఖ్యలు ద్వారా ప్రతి మహిళకు చేరుతాయని తెలిపారు.మైలాన్ అనే సంస్థ ద్వారా సి ఎస్ ఆర్ నిధుల నుండి ఈ ఐదు మండలాల మహిళలకు కుట్టు మిషన్లు శిక్షణ కార్యక్రమం చేపట్ట బోతున్నామని, ఇప్పటికే మహదేవ్ పూర్ మండల కేంద్రంలో ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది అన్నారు.

ప్రభుత్వం ఆర్థికంగా బలోపేతంగా లేకున్నా ఇచ్చిన మాట ప్రకారం ఒకదాని తర్వాత ఒకటి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రజలు ఈ ప్రభుత్వాన్ని ఎల్లప్పుడూ ఆశీర్వదించాలనిమంత్రి కోరారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. జిల్లాలో మహిళా శక్తి క్యాంటీన్లు, మహిళ శక్తి బస్సులు, మహిళా సమాఖ్యలలోని సభ్యులైన మహిళలకు కుట్టు మిషన్లు అందించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు



యూనిఫామ్ లు సైతం మహిళలే కుట్టి అందిస్తున్నారని అన్నారు. భూపాలపల్లి, కాటారం డివిజన్లలోని అన్ని మండలాలకు ఒకటి చొప్పున మహిళా శక్తి పెట్రోల్ బంకులు ఏర్పాటుకు స్థల సేకరణ జరుగుతుందని తెలిపారు. మహిళలు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్పి సంకీర్త్, ట్రేడ్ ప్రమోషన్ ఛైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి,అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి,కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ రాజబాబు, రాష్ట్ర ఉపాధి హామీ పథకం సభ్యులు రమేష్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ తిరుమల సమ్మయ్య, సింగిల్ విండో ఛైర్మన్ మొండెయ్య తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల పట్టణ కేంద్రంలో మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన ట్రాఫిక్ పోలీసులు.

**25 మంది మైనర్లకు జరిమాన.**
**రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా ప్రజల రక్షణ కోసమని గుర్తించాలి.**
**నంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా .**

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.

రహదారి ప్రమాదాలను నివారించడమే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఐపిఎస్ మరియు కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు మరియు నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ సునీల్ షోరాణ్ ఐపిఎస్ సూచనలతో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు పట్టణ



కేంద్రంలో మైనర్లు వాహనాలు నడపడం పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించబడింది. ఈ సందర్భంగా 25 మంది మైనర్లు చట్టవిరుద్ధంగా టూ వీలర్ వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించి, ఒక్కొక్కరికి 5,000/- రూపాయల చొప్పున 1,25,000/- జరిమాన విధించడంతో పాటు వారిని తల్లిదండ్రులు, సంరక్షకులను స్టేషన్ వద్దకు పిలిపించి రహదారి భద్రత, మైనర్ల వాహన నడపడం వల్ల కలిగే చట్టపరమైన పరిణామాలు మరియు బాధ్యతగల పర్యవేక్షణ అవసరంపై అవగాహన కల్పించారు. అదనంగా, మైనర్లకు ట్రాఫిక్ నియమాలు మరియు సురక్షిత డ్రైవింగ్ పద్ధతులపై ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది.ఈ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాలు నిరంతరం జరుగుతూ ఉంటాయి. కావున ప్రజలు తప్పనిసరిగా రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యస్థానాలు చేరాలని కోరుకోవడం తోపాటు ఇవన్నీ ప్రజలు రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా రక్షణ కోసమేనని గుర్తించి పోలీసులకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేయడం జరుగుతుంది.

### ఆంధ్రప్రదేశ్‌లో రైతులు ఆందోళన అంచులలో

# క్రాప్ హాలిడే తప్పదన్న పోతిరెడ్డి నాగార్జున రెడ్డి

పోరుమామిళ్ల, నవంబర్ 23 ( పల్లె వెలుగు)

ఆంధ్రప్రదేశ్‌లో రైతుల పరిస్థితి రోజు రోజుకూ దారుణ స్థితికి చేరుకుంటోందని, రాష్ట్రంలో అన్నదాతలు క్రాప్ హాలిడే ప్రకటించే స్థితికి వెళ్లిపోయారని మాజీ పంచాయతీరాజ్ %ఒ% రూరల్ డెవలప్మెంట్ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి గారు ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,

“నేను ఒక రైతుబిడ్డగా ప్రస్తుతం రాష్ట్రంలోని రైతుల అసలు పరిస్థితిని చెబుతున్నాను. స్వాతంత్రం వచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో రైతులు ఇంత తీవ్ర ఇబ్బందులు ఎప్పుడూ ఎదుర్కోలేదు” అని తెలిపారు.రైతులు పండించే ప్రతి పంటకు ు పొగాకు, వరి, పత్తి, మిర్చి, టమోటా, మొక్కజొన్న, అరటి, కొబ్బరి, వేరుసెనగ, నిమ్మ, మామిడి, చెరకు, బొప్పాయి, పసుపు ు గిట్టుబాటు ధరలు అందక నష్టాలతో మునిగిపోయారని ఆయన పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లో ఎరువుల కొరత తీవ్రంగా పెరిగిందని అన్నారు.ఎన్నికలకు ముందు ‘అన్నదాత సుఖీభవ’ పేరిట ప్రతి రైతు ఖాతాలో సంవత్సరానికి ?20,000 ఇస్తానని చంద్రబాబు గారు చెప్పి మొదటి సంవత్సరం ఏమీ ఇవ్వకుండా వెనక్కి తగ్గడం, రెండో సంవత్సరం కేవలం ?5,000 మాత్రమే జమ చేయడం, సుమారు ఏడు లక్షల మంది రైతులు ఈ పథకంలో



మోసపోయారని ఆయన విమర్శించారు.గత ప్రభుత్వంలో ఇన్‌పుట్ సబ్సిడీ, ఉచిత భీమా పథకం రైతుల తరపున ప్రభుత్వమే చెల్లించేదని, రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు సరఫరా చేయడంతో పాటు పంటలను గిట్టుబాటు ధరలకు ప్రభుత్వమే కొనుగోలు చేసేదని ఆయన గుర్తు చేశారు.అరటి పంట పరిస్థితిని వివరించిన ఆయన,“గత ప్రభుత్వంలో అరటి ఒకటన్ను ?25,000 వరకు పలికేది. ఇప్పుడు అదే పంటకు ?1,000%-?%1,500 మాత్రమే ధర వస్తోంది. కానీ ఒక ఎకరా అరటి సాగు చేయాలంటే ?1.30 లక్షల నుంచి ?1.50 లక్షల వరకు ఖర్చువుతోంది. రైతులు పంట తీయకుండానే దున్నిపారేయాల్సిన స్థితికి వచ్చారు” అని చెప్పారు.

2014%-%2019 మధ్య రాష్ట్రంలో 1.75 లక్షల ఎకరాల్లో అరటి సాగుతో 45 వేల టన్నుల ఎగుమతులు జరిగేవని, 2019%-%2024 మధ్య వైయస్ జగన్ తీసుకున్న పద్ధతులతో అరటి సాగు 2.74 లక్షల ఎకరాలకు పెరిగి, 3 లక్షల టన్నుల ఎగుమతులు జరిగాయని తెలిపారు.2018%-%19లో టిడిపి ప్రభుత్వంలో అరటి ధర ఒకటన్ను ?5,000 దాటలేదని, కానీ 2020%-%2022 మధ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి “ బెస్ట్ స్టేట్ ఇన్ బనానా” అవార్డు వరించిందని ఆయన చెప్పారు. అనంతపురం నుండి ముంబై వరకు ప్రత్యేక రైలుతో పాటు సౌదీ అరేబియా, బహ్రెయిన్, కువైట్, యూరప్, యూఏఈ, అమెరికాకు భారీగా ఎగుమతులు జరిగేవని వివరించారు.“రైతే రాజు%౹౸% రైతే దేశానికి వెన్నెముక అనే మాట గతంలో నిజమైంది. కానీ నేడు రైతుల వెన్నెముక విరిగిపోయింది. అప్పులు పెరిగి రైతు ఆత్మహత్యలు పెరిగాయి” అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు వ్యవసాయాన్ని ‘దండగ’గా పేర్కొన్నారని, కానీ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా వ్యవసాయ రంగం పండుగల శోభ పొందే విధంగా రుణమాఫీ, ఉచిత విద్యుత్, భారీగా సాగునీటి ప్రాజెక్టుల పూర్తి ద్వారా రైతులకు బలమైన ఆర్థిక రక్షణ కల్పించారని అన్నారు.

ఇప్పటి పరిస్థితుల్లో రైతులను కాపాడే చర్యలు ప్రభుత్వం తక్షణమే తీసుకోకపోతే, ఆంధ్రప్రదేశ్‌లో క్రాప్ హాలిడే అనివార్యమవుతుందని పోతిరెడ్డి నాగార్జున రెడ్డి హెచ్చరించారు

## గోర్ బంజారా సంత్ సేవాలాల్ సంస్కృతి నిర్వహణ కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

గోర్ బంజారా సాంస్కృతి సాంప్రదాయాలను గౌరవించి పురాతన నుంచి అనాదిగా వస్తున్న ఆచారాలను మరువకూడదని బంజారా సంఘ నేతలు పేర్కొన్నారు.ఆదివారం నంద్యాల పట్టణంలోని స్థానిక ప్రథమనంది ఆలయ ఆవరణంలో జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ అధ్యక్షతన, గోర్ బంజారా సంత్ సేవాలాల్ మహారాజ్ సంస్కృతి నిర్వహణ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బి పుల్లన్న నాయక్, ప్రధాన కార్యదర్శిగా జె కృష్ణ నాయక్, కోశాధికారిగా ఎస్ మత్రు నాయక్, గౌరవ అధ్యక్షుడిగా హాతి నాయక్, బి శంకర్ నాయక్, గౌరవ సలహాదారులుగా నారాయణ నాయక్, లక్ష్మ నాయక్, ఉపాధ్యక్షులుగా పటాన్ నాయక్ చందు నాయక్, డాక్టర్ కాంతారావు నాయక్, కేశాలు నాయక్, జాయింట్ సెక్రటరీగా కే రవి నాయక్, చందు నాయక్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎస్కే బాలనాయక్, విజయ్ నాయక్, సోషల్ మీడియా ఇన్చార్జి కే రాజు నాయక్, డుమావత్ స్వామి నాయక్, మరియు ఇతర కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ దేశంలో ఎంతో మహోన్నతమైన సంస్కృతి సాంప్రదాయాలకు పేరుగాంచిన బంజారాలకు స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు కావస్తున్న ఇప్పటివరకు నంద్యాల పట్టణంలో సుగాలి బంజారాలకు గుడి నిర్మాణం కొరకు ఒక్క సెంటు స్థలం లేకపోవడం బాధాకరమన్నారు. అన్ని కులాలకు స్థలాలు కేటాయించి ఆలయ నిర్మాణానికి ప్రభుత్వాలు సహకరించాయని అందులో భాగంగానే బంజారా కుల దైవమైన సంత్ సేవాలాల్ మహారాజ్ మారెమ్మ దేవతల ఆలయ నిర్మాణం కొరకు ప్రభుత్వం స్పందించి స్థలాన్ని కేటాయించి గుడి నిర్మాణానికి సహకరించాలని కోరారు. అదేవిధంగా ఇల్లు లేని గిరిజనులకు పట్టాలు మంజూరు చేసి పక్కా ఇల్లు కట్టించి ఆదుకోవాలని అధికారులను విన్నవించారు.బంజారాల అభ్యున్నతికి, అభివృద్ధి ధ్యేయంగా ఈ నూతన కమిటీ సభ్యులు కృషి చేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నూతన కమిటీ సభ్యులు బంజారా నాయకులు పాల్గొన్నారు.

## ఎర్రమ్మగడ్డ ఆది జాంబవ నూతన కమిటీ ఎన్నిక



### యూత్ అసియేషన్ అధ్యక్షుడుగా జన్ను పవన్ కళ్యాణ్.

భూపాలపల్లి నవంబర్ 23 పల్లె వెలుగు ప్రతినిధి:

గణపురం మండల కేంద్రంలోని ఎర్రమ్మగడ్డ ఆది జాంబవ నూతన కమిటీ ఎన్నిక ఆదివారం జరిగింది.యూత్ అసియేషన్ అధ్యక్షుడుగా జన్ను పవన్ కళ్యాణ్. కార్యదర్శి మేకల వంశీకోశాధికారి చిలువేరు విద్య సాగర్.ఉపాధ్యక్షుడు మేరుగు గణేష్, ఆర్గనైజర్ ఆలూరి నితిన్ జాయింట్ సెక్రెటరీ దుప్పటి అజయ్ వర్మ, ప్రధాన కార్యదర్శి ప్రేమ్ సాగర్ గౌరవ సలహాదారుగా మంద మహేష్, గౌరవ అధ్యక్షులుగా సామర్ల నాగరాజు, సభ్యులుగా కొయ్యల రమేష్ మెరుగు ప్రశాంత్ పెండ్యాల శ్రీకాంత్ రేణు కుంట్లహర్షవర్ధన్ మల్యాల అరుణ్ జన్ను ప్రశాంత్ లు ఎన్నికయ్యారు.

## విద్యుత్ ఘాతంతో పశువుల కొట్టం దగ్ధం



మహానంది, పల్లె వెలుగు :

మహానంది మండలం సీతారామపురం గ్రామంలో వెంకటసుబ్బయ్య కి చెందిన పశువుల కొట్టం ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతంతో దగ్ధమైంది. ఆదివారం గ్రామస్తుల వివరాల మేరకు..వెంకటసుబ్బయ్య కి చెందిన పశువుల కొట్టంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి అన్నారు. ఆ సమయంలో పశు వులు ఉండటంతో పశువుల యజమాని గ్రామస్తులు వెంటనే అప్రమత్తమై పశు వులను తాళ్లు విడిపించి బయటికి తోలారు.దీంతో వెంటనే స్థానికులు నంద్యాల అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందజేశారు.వారు ఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పి వేశారు. అప్పటికే పశువుల కొట్టం, డ్రిప్ పైపులు పూర్తిగా కాలిపోయాయని తెలిపారు.

## బద్వేల్ బి. యస్. పి.అధ్యక్షుడుగా చందులూరి బ్రహ్మయ్య

పోరుమామిళ్ల నవంబర్ 23 ( పల్లె వెలుగు)

బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్ల పట్టణంలో బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సగిలిగురప్ప ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయి కమిటీ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో బద్వేల్ అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షునిగా చందులూరి బ్రహ్మయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా సగిలి గుర్రప్ప మాట్లాడుతూ దేశంలో జాతీయ పార్టీలలో బి. యస్. పి కి మూడవ స్థానం లభించిందంటే ఈ పార్టీకి ఎంత ఆదరణ కలదో తెలుస్తుందన్నారు.మాన్యశ్రీ కాన్షిరాం బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎంతగానో శ్రమించారని గుర్తు చేశారు. అంబేద్కర్ సిద్ధాంతాలను దేశంలో ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకువెళ్లాలన్నారు. బహుజనుల రాజ్యాధికారమే బీఎస్పీ ప్రధాన లక్ష్యం అన్నారు.బద్వేల్ నియోజకవర్గ అధ్యక్షుడు చందులూరి బ్రహ్మయ్య మాట్లాడుతూ 85% ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ మరియు మిగతా



సామాజిక వర్గాలలో వెనుకబడిన వారు ఉన్నారని ఆర్థిక సామాజిక రంగాలలో వారి పురోభివృద్ధి సాధించేందుకు బి. యస్. పి ప్రముఖ పాత్ర వహిస్తుందన్నారు. బద్వేల్ నియోజకవర్గం లో బహుజనుల హక్కుల పోరాటంలో తన వంతు కృషి చేస్తానన్నారు. ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును సరైన విధానంలో ఉపయోగించి బహుజనుల సామాజిక అభివృద్ధికి తోడ్పడాలన్నారు. తనకు అప్పగించిన నియోజకవర్గ పార్టీ బాధ్యతలను విస్మరించకుండా పార్టీ అభివృద్ధికై నిరంతరం కృషి చేస్తానన్నారు. ప్రతి పౌరుడు రాజ్యాంగ హక్కులు,చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అప్పుడే సామాజిక అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. జిల్లా ఇన్చార్జి డిఎస్ జయరాం మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు 78 సంవత్సరాలుగా బహుజనులను అణగదొక్కుతున్నారన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బ్రిటిష్ వాళ్లతో పోరాడి మనకు ఓటు హక్కు తెచ్చారని ఆ ఓటును మనం ఇతర పార్టీ అభ్యర్థులకు వేసి మన మహా పురుషులను అవమాన పరుస్తున్నామన్నారు. మన జీవితాలను మనమే పాడు చేసుకుంటున్నామని ఆయన మండిపడ్డారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలకు చట్టసభల్లో సంపూర్ణ న్యాయం చేసే ఏకైక పార్టీ బహుజన సమాజ్ పార్టీ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బేబీ, ప్రధాన కార్యదర్శి ఏసోబు,కార్యదర్శి,కోశాధికారి మరియు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు

## భగ్గుమంటున్న నిత్యావసర సరుకుల ధరలు

పల్లె వెలుగు.నవంబరు 23 .

మార్కెట్లో నిత్యావసర సరుకుల ధరలు రోజురోజుకు భగ్గుమంటూ పెరుగుతుండటం సామాన్య, మధ్యతరగతి కుటుంబాల గుండెల్లో దడ పుట్టిస్తోంది. ఒకప్పుడు ఐదు వందల రూపాయలతో నిండిపోయే సరుకుల సంచీ, ఇప్పుడు వెయ్యి రూపాయలు పెట్టినా సగం నిండనంత దుస్థితి. స్థిర ఆదాయం ఉన్నవారికే ఈ భారాన్ని మోయడం కష్టంగా మారితే, కూలీలు, చిన్న వ్యాపారులు, తాత్కాలిక ఉద్యోగాలపై ఆధారపడిన కుటుంబాల ఆర్థిక స్థితి మరింత సంక్షోభంలో పడుతోంది. వీరికి పెరిగిన ధరలను తట్టుకునేంత భత్యాలు పెరగడం లేదుబీ ఆదాయం అదే ఉండగా ఖర్చులు మాత్రం రెట్టింపు కావడం జీవన విధానాన్ని పూర్తిగా దెబ్బతీస్తోంది.

సాధారణంగా నవంబర్%-%డిసెంబర్ నెలలు కూరగాయల ఉత్పత్తికి అనుకూల కాలం. ఈ సమయంలో మార్కెట్లో సరఫరా ఎక్కువగా ఉండటంతో ధరలు తగ్గడం సహజం. కానీ ఈ ఏడాది పరిస్థితి పూర్తిగా విరుద్ధంగా మారింది. అసాధారణ వాతావరణం ఈ ధరల ఎగసిపాటుకు మూలం. వరుస వర్షాలు, తుఫానులు, ఊహించని వాతావరణ మార్పులు విస్తారంగా పంటలను నాశనం చేశాయి. పంట పొలాల్లోనే పాడవడం, దిగుబడి తీవ్రంగా తగ్గడం, మార్కెట్లో సరఫరా మందగించడయివన్నీ కలిసి ధరలను ఆకాశానికెత్తాయి.ఇది ఒక్కటే సమస్యకాదు. రవాణా వ్యవస్థను కూడా ప్రకృతి వైపరీత్యాలు అతలాకుతలం చేశాయి. పలు ప్రాంతాల్లో రహదారులు దెబ్బతినడంతో సరుకుల రవాణా ఆలస్యం అవుతోంది. దానికి తోడు, ఇంధన ధరలు పెరగడం రవాణా ఖర్చులను మరింత పెంచింది. రవాణా వ్యయం పెరిగిన ప్రతీసారి, అది వినియోగదారుడి జేబు నుంచే వసూలవుతోంది. ఈ కారణాల కలయికతో మార్కెట్లో సరుకుల కొరత ఏర్పడి




ధరలు ఒక్కసారిగా రెట్టింపు అయ్యాయి.

ఉదాహరణకు, తుఫాను ముందు ?30%-?%40 ఉన్న టమాటా ఇప్పుడు ?80%-?%100 వద్ద నిలిచిపోయింది. బెండకాయ, బీరకాయ, గోరుచిక్కుడు వంటి సాధారణ కూరగాయల ధరలు కూడా ఇర?ం అయ్యాయి. ఆకు కూరలు అయితే రోజువారీ లభ్యత అనిశ్చితంగా మారడంతో మరింత ఖరీదైన వస్తువులుగా మారాయి. రోజూ వంట చేసే మహిళలకు ఇది పెద్ద తలనొప్పిగా మారింది.

వ్యవసాయ రంగంలో ఎదురవుతున్న ఇలాంటి అస్థిరత ప్రజల జీవితాలను నేరుగా ప్రభావితం చేస్తోంది. ధరల పెరుగుదల అంటే కేవలం మార్కెట్ అసమతుల్యత మాత్రమే కాదుబీ అది ప్రభుత్వ జోక్యం, సరఫరా వ్యవస్థ, మధ్యవర్తుల ???ంత్రణ వంటి అంశాల్లో ఉన్న లోపాలను కూడా వెలికితీస్తోంది.ఈ సమస్య నుంచి బయటపడడానికి నిపుణులు పలు నిర్మాణాత్మక పరిష్కారాలను సూచిస్తున్నారు. ముందుగా ప్రభుత్వం తక్షణ జోక్యం అవసరం. ముఖ్యంగా రైతు బజార్లు, ప్రభుత్వ పంపిణీ కేంద్రాల ద్వారా సబ్సిడీ ధరలకు కూరగాయలు, నిత్యావసరాలు అందుబాటులో ఉండేలా చూడాలి. ధరలు నియంత్రణలో ఉండాలంటే సరఫరా స్థిరంగా ఉండాలి. అందుకోసం శీతల గిడ్డంగుల నిర్మాణం అత్యవసరం. చెరిగిపోయే ఉత్పత్తులను నిల్వ చేసుకునే సౌకర్యం లేకపోవడం వల్లే మార్కెట్లో ధరలు అకస్మాత్తుగా పెరుగుతున్నాయి.

రవాణా రంగంలో ఇంధన రాయితీలు లేదా ప్రత్యేక సబ్సిడీలు అందించడం ద్వారా రవాణా ఖర్చును తగ్గించవచ్చు. దీనివల్ల వినియోగదారుడిపై పడే అదనపు భారం తగ్గుతుంది. వ్యవసాయంలో వాతావరణ మార్పులు తప్పనిసరి వాస్తవం కాబట్టి, తక్కువ కాలంలో దిగుబడి ఇచ్చే, తక్కువ ప్రమాదమున్న పంటలను సాగుచేయడంపై రైతులకు అవగాహన కల్పించాలి.

ఈ నేపథ్యంలో అత్యంత కీలకంగా కనిపిస్తున్న అంశం మధ్యవర్తుల ఆధిపత్యం. రైతుకు సరైన ధర దక్కడం లేదు, వినియోగదారుడు మాత్రం అధిక ధర చెల్లిస్తున్నాడు. మధ్యవర్తులే లాభాన్ని సమగ్రంగా స్వాధీనం చేసుకుంటున్నారు. దీనిని అరికట్టాలంటే రైతు%-%వినియోగదారుడి మధ్య ప్రత్యక్ష విక్రయ వేదికలను బలోపేతం చేయాలి.నిత్యావసర సరుకుల ధరలు పెరగడం అనేది వాతావరణం, రవాణా, సరఫరా లోపాలు, మరియు వ్యవస్థలోని వ్యతిరేక శక్తుల కలయికతో ఏర్పడిన సంక్లిష్ట సమస్య. అయితే సమన్విత ప్రభుత్వ జోక్యం, సరఫరా శ్రేణిలో సంస్కరణలు, రైతు%-%వినియోగదారుల మధ్య ప్రత్యక్ష సంబంధాల బలోపేతయివి అమల్లోకి వస్తేనే సామాన్య ప్రజలపై పడుతున్న భారాన్ని తగ్గించవచ్చు. నిత్యావసరాల ధరలను స్థిరీకరించడం కేవలం ఆర్థిక వ్యవస్థ కోసం కాదుబీ కోట్లాది కుటుంబాల నిత్యజీవితం కోసం అత్యవసరం.(సి.హెచ్. ప్రతాప్)

## ఆళ్లగడ్డలో ఘనంగా భగవాన్ శ్రీ సత్యసాయి బాబాశత జయంతి వేడుకలు







ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 23 పల్లె వెలుగు.:

ఆళ్లగడ్డ పట్టణంలోని విశ్వరూప నగర్లో వేద పిజియో వైద్యశాల నందు శ్రీ సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్పెషల్ ఆఫీసర్ హరి గోపాల్ మండల తహసిల్దార్ జ్యోతి రత్న కుమారి ఎంపీడీవో నూర్జహాన్ శానిటరీ ఇన్స్పెక్టర్ బాలస్వామి ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ సి. రాంగోపాల్ రెడ్డి అహోబిల ఆయుర్వేద డాక్టర్ సుభద్ర డాక్టర్ సీతా కళ్యాణి వార్డు ఇన్చార్జి కె రామాచారి విశ్వకర్మ తదితరులు హాజరయ్యారు ఫిజియోథెరపీ వైద్య శిబిరానికి ఐఏపి నంద్యాల జిల్లా అధ్యక్షులు రోహిణి విజయ్ మరియు వేదా ఫిజియో వైద్యులు డాక్టర్ వి నరేంద్ర దేవ్ డాక్టర్ వి సుబ్బారావు మరియు డాక్టర్ జగదీష్ డాక్టర్ మల్లికార్జున గుప్తా పాల్గొని వందమంది పైగా రోగులను పరీక్షించి ఫిజియోథెరపీ వ్యాయామాల చిత్రాలు. నొప్పి నివారిణి లేపనములు ఇతర వైద్య సామాగ్రి అందజేశారు స్వచ్ఛంద సేవకులుగా సి రాఘవేంద్ర ఖలీల్ అహమ్మద్



నర సింహారెడ్డి ఇతరులు పాల్గొన్నారు వీరందరి సహకారంతో కార్యక్రమం ముగిసిందని డాక్టర్ వి నరేంద్ర దేవ్ తెలిపారు.

## “మనుగడను మోసే మౌన నేస్తాలు: చెట్లు!”

నవంబర్ 23:-పల్లెవెలుగు (రచయిత):



శీర్షిక మౌన నేస్తాలు భగ భగ మండుటెండలో జడువక మనకు చల్లని నీడతో స్వాగతమిచ్చె చెట్లు మన చుట్టూ ఉన్న మౌన నేస్తాలు అని తెలుసుకోనిమొక్కలను నాటు నాటించుబడిపిల్లలకు బెంచిలై,బడిపంతులకు కుర్చీలైప్రేమతో వారిని బరువనక మోసేచెట్లు మన చుట్టూ ఉన్న మౌన నేస్తాలు అనితెలుసుకోని, మొక్కలను నాటు, నాటించు వృద్ధాప్యములో పెద్దకొడుకువోలే చేతికర్రైసేవలందించే చెట్లు మన చుట్టూ ఉన్న మౌన నేస్తాలు అని తెలుసుకోని, మొక్కలను నాటు నాటించుదివ్య ఔషధాలు అందించి మహమ్మా రిజబ్బులను నయం చేసే చెట్లు మన చుట్టూ ఉన్న మౌన నేస్తాలు అని తెలుసుకోని మొక్కలను నాటు నాటించువిందు వినోదాల్లో మధుర ఫలాలు అందించినీకు పేరు ప్రఖ్యా తలు తీసుకవచ్చే చెట్లు మన చుట్టూ ఉన్న మౌన నేస్తాలు అని తెలుసుకోని మొక్కలను నాటు నాటించుసకాలంలో వర్షాలు అందించి రైతన్నల పాలిటకల్పవృక్షమైనిలిచే చెట్లు మన చుట్టూ ఉన్న మౌన నేస్తాలు అని తెలుసుకోనిమొక్కలను నాటు నాటించుమన పుట్టుక నుండిగిట్టేవరకు కష్టసుఖాల్లో పాలుపంచుకుంటు మన మనుగడకుజీవనాధారం నిలిచే చెట్లు మన చుట్టూఉన్న మౌన నేస్తాలు అని తెలుసుకోని మొక్కలను నాటు నాటించురచన మంజుల పత్తిపాటిమాజీ డ్కెరెక్టర్ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ రాష్ట్రం చరవాణి 9347042218.

## ఆర్ఎస్ ప్రవీణ్ జన్మదిన సందర్భంగా దుప్పట్ల పంపిణీ.



. ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల వెంకటేష్.

వెల్దండ నవంబర్ 23, పల్లె వెలుగు దినపత్రిక:

వెల్దండ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు బస్టాండ్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఉప్పల ట్రస్ట్ అధినేత, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరై బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో కలిసి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలు ఒకరికొకరు తినిపించుకుంటూ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని వృద్ధులకు, రోగులకు, మహిళలందరికీ దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, మాజీ ఎంపీపీ పుట్ట.రాంరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్, నాగులు నాయక్, మాజీ సర్పంచ్ మోక్తాల శేఖర్, మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్, తెలంగాణ ఉద్యమకారుడు జోగయ్య, పోలే అశోక్, మాజీ ఎంపిటిసి హన్మంత్, రాత్లావత్ హనుమంత్, పూరి రమేష్, జంగిలి ప్రసాద్, ఎన్నం శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు సోమయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం.



వెల్దండ నవంబర్ 23 పల్లె వెలుగు దినపత్రిక:

వెల్దండ మండల పరిధిలోని లింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు మల్లెపాకుల సోమయ్య ఇటీవల మరణించడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న వెల్దండ మండల మాజీ జెడ్పీటీసి, పోతేపల్లి మాజీ సర్పంచ్ వావిళ్ళ వెంకటమ్మ పరామర్శించి తక్షణ సహాయంగా రూ. 30 వేల రూపాయలు మృతుని తల్లి లక్ష్మమ్మకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వెంకటమ్మ, మాజీ ఉప సర్పంచ్ మహమ్మద్ అలీ, కొప్పు శ్రీను, కొప్పు ప్రదీప్, నందయ్య, జోగు లింగమయ్య, రత్నమయ్య, షాబుద్దీన్, రాణి, కొమ్ము రాకేష్, కొమ్ము కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం.

## . వెల్దండ మాజీ జెడ్పిటిసి వావిళ్ల వెంకటమ్మ

వెల్దండ నవంబర్ 23 పల్లె వెలుగు దినపత్రిక:

కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో వెల్దండ మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని మాజీ జెడ్పిటిసి వెంకటమ్మ, మాజీ ఉప సర్పంచ్ ఆలీ లు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని లింగారెడ్డిపల్లి గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల ద్వారా రూ. 5 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, లింగారెడ్డి పల్లి నుండి జూపల్లి గ్రామం వరకు రూ. 3.6 లక్షలతో మట్టి రోడ్డు నిర్మాణ పనులకు, అలాగే సిలోన్ బండ తండ నుండి పోతేపల్లి గ్రామం వరకు రూ. 2.4 లక్షలతో మట్టి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మండలంలో అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలు సాగుతున్నాయన్నారు. ప్రజల అవసరాల దృష్టిలో పెట్టుకొని, ప్రజా సమస్యల పరిష్కరించేందుకు ఎమ్మెల్యే నిర్విరామంగా కృషి చేస్తున్నారని మాజీ ఉపసర్పంచ్ ఆలీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాడు రామ్ నాయక్, శ్రీను, షాబుద్దీన్, ప్రదీప్, కొప్పు రాణి, జోగు లింగమయ్య, రత్నమయ్య, నందయ్య, రాజేష్,



అల్లాజి, శివ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన డీసీసీ అధ్యక్షుడుగా ఎన్నికైన డా. వంశీ కృష్ణకు ఘన సన్మానం.

వెల్దండ నవంబర్ 23, పల్లె వెలుగు దినపత్రిక:

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తాజాగా ప్రకటించిన జిల్లా కమిటీ అధ్యక్షులలో భాగంగా నాగర్ కర్నూలు జిల్లా డీసీసీ అధ్యక్షుడిగా, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మూడోసారి నియమితులయ్యారు. ఈ సందర్భంగా వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనను ఘనంగా సన్మానించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. సన్మాన అనంతరం వంశీకృష్ణ మాట్లాడుతూ.. నన్ను విశ్వసించి ఈ బాధ్యత ఇచ్చిన పార్టీ హై కమాండ్ కు, నాకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపి, కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం నిరంతరం పనిచేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డి, జిల్లా సేవాదళ్ ఉపాధ్యక్షులు కొయ్యల పుల్లయ్య, బుక్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# బొల్లంపల్లి సర్పంచ్ రిజర్వేషన్ బీసీ కి కేటాయించాలి

నాగర్ కర్నూల్ ప్రతినిధి/ శ్రీనివాస్, నవంబర్23 (పల్లె వెలుగు) :

వెల్దండ, మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామపంచాయతీ ఏర్పడినప్పటి నుండి నేటి వరకు బీసి జనరల్ అభ్యర్థికి కేటాయించ బడలేదు. ఒక్కసారి సుమారుగా 25 సంవత్సరాల క్రితం , బిసి లేడీ పుల్లమ్మ సర్పంచిగా గెలిచిన కాలంలో బీసీ లేడికి కేటాయించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తామని అదే సమయంలో రిజర్వేషన్ డిక్లేర్ చేసి సర్పంచ్ బిసి జనరల్ అని, ఎంపీటీసీ ఎస్సీ అనడంతో ఆయా వర్గాల్లో ఆశలు చిగురించాయి. కానీ నేడు ఆ రిజర్వేషన్ను రద్దుచేసి జనరల్ అభ్యర్థికి రిజర్వుడు చేయడంతో బీసీ వర్గాల ఆశలపై నీళ్లు చల్లారని , బీసీ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.




# భగవాన్ సత్యసాయి శతజయంతి సేవలు ప్రపంచానికి మార్గదర్శకం ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి

పోరుమామిళ్ల, నవంబర్ 23 (పల్లె వెలుగు):

మారుమూల గ్రామంలో పుట్టిన ఒక దైవిక లక్ష్యం నేడు ప్రపంచవ్యాప్తంగా ఆధ్యాత్మికత, సేవకు ప్రతిరూపంగా నిలుస్తోందని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి గారు పేర్కొన్నారు. పోరుమామిళ్ల పట్టణంలోని శ్రీ సత్యసాయి ప్రేమసుధా మందిరంలో జరుగుతున్న భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శతజయంతి మహోత్సవాల్లో ఎమ్మెల్సీ గారు మంజునాథ సుధాకర్ గారి ఆహ్వానం మేరకు ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భగవాన్ సత్యసాయిబాబా ప్రతిమకు పుష్పమాల వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ గారు మాట్లాడుతూఒ చిన్న గ్రామంలో జన్మించిన సత్యసాయి బాబా ప్రపంచానికి ప్రేమ, సమత, సేవ, మానవత్వం వంటి విలువలను బోధిస్తూ కోట్లాది మందికి స్ఫూర్తిగా నిలిచారని అన్నారు.





భగవాన్ బోధనలను మార్గదర్శకంగా తీసుకొని శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్, సేవా సంస్థలు సమాజానికి అందిస్తున్న సేవలు అపారమని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా సత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల ద్వారా ప్రపంచ స్థాయి వైద్య సేవలు పూర్తిగా ఉచితంగా అందిస్తూ అనేకమంది ప్రాణాలను రక్షిస్తున్న సేవలు మరువలేనివని తెలిపారు. భగవాన్ సత్యసాయిబాబా శతజయంతి మహోత్సవాల్లో పాల్గొనడం తనకు గౌరవంగా భావిస్తున్నానని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర-జిల్లా స్థాయి నాయకులు రాళ్లపల్లి నరసింహులు, చిత్తా గిరి ప్రణీత్ రెడ్డి, పెసల గణేష్, గంగయ్య పాల్గొన్నారు.

# సబ్ డివిజన్ పరిధిలో 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంది

## ఆళ్లగడ్డ డీఎస్పీ కె. ప్రమోద్

ఆళ్లగడ్డప్రతినిధి నవంబర్ 23, పల్లె వెలుగు

ఆళ్లగడ్డ సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్ లు అనగా ఆళ్లగడ్డ టౌన్, ఆళ్లగడ్డ రూరల్, చాగలమర్రి, దొర్నిపాడు, శిరివెళ్ల, ఉయ్యాలవాడ, రుద్రవరం, కోవెలకుంట్ల, రేవనూరు, సంజామల, కొలిమిగుండ్ల యుపిఎస్ మొదలగు పోలీస్ స్టేషన్ ల పరిధిలో సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉందని ఆళ్లగడ్డ డి ఎస్ పి కే. ప్రమోద్ తెలిపారు. ఆదివారం తమ కార్యాలయం లో ఆయన మాట్లాడుతూ సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్ లలో 30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉన్నందున ఎవరైనా గానీ ఏవైనా సభలు, సమావేశాలు,



ర్యాలీలు, ఉత్సవాలు , ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించుకొదలచిన వారు తప్పనిసరిగా పోలీస్ వారి అనుమతి తీసుకోవాలి అన్నారు. సభలు, ఊరేగింపులు అలాగే బహిరంగ సభలను నియంత్రించకపోతే, శాంతిభద్రతలకు భంగం వాటిల్లడంతోపాటు ప్రజాజీవనానికి ప్రమాదం, ప్రజా ఆస్తులకు నష్టం వాటిల్లే అవకాశం ఉందన్నారు. కావున 30 పోలీస్ ఆక్ట్ షరతులకు సంబంధించి ఏదైనా ఉల్లంఘన, చట్టవిరుద్ధంగా పరిగణించబడుతారన్నారు. అలాగే ప్రాసిక్యూషన్‌కు బాధ్యత వహించవలసి ఉంటుందన్నారు పోలీసు చట్టంలోని 30 సెక్షన్ ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## మావోయిస్టు హిడ్మా ఎన్‌కౌంటర్ బూటకం



హిమాయత్ నగర్:
ఏపీ అల్లూరి జిల్లా మారేడుమిల్లిలో ఈ నెల 18న జరిగిన మావోయిస్టు హిడ్మా ఎన్‌కౌంటర్ ఒక బూటకమని తెలంగాణ పౌర హక్కుల సంఘం తెలిపింది. శనివారం హైదరాబాద్ హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ మాట్లాడారు. ఈ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు మడివి హిడ్మాతో పాటు మరో ఐదుగురిని భద్రతా బలగాలు హత్య చేశాయని ఆరోపించారు. హిడ్మాను పోలీసులు నిర్బంధించి, చిత్రహింసలకు గురి చేశారని, అదుపులో ఉన్న ఆయనను న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టకుండా ఎలా ఎన్‌కౌంటర్ చేస్తారని ప్రశ్నించారు. నిజ నిర్ధారణ కోసం ఏపీకి వెళ్తే తమను అక్కడి ప్రభుత్వం అనుమతించడం లేదన్నారు. కార్యదర్శి నారాయణరావు మాట్లాడుతూ.. గత 22 నెలలుగా ఆపరేషన్ కగార్ పేరుతో 84 బూటకపు ఎన్‌కౌంటర్‌లలో 780 మందిని కేంద్ర ప్రభుత్వం హత్య చేసిందన్నారు. రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని పౌర సమాజం ఖండించాలన్నారు. ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేసి, ఇప్పటి వరకు జరిగిన ఎన్‌కౌంటర్లపై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

## భగవాన్ శ్రీ సత్య సాయి బాబా ప్రజలకు ఆదర్శప్రాయులు.

–జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల పట్టణం సంజీవనగర్‌లోని సత్య సాయి కళ్యాణమండపంలో ఆదివారం భగవాన్ శ్రీ సత్య సాయి బాబా జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, డిఆర్ఓ రాము నాయక్‌తో పాటు పలువురు జిల్లా అధికారులు భగవాన్ సత్యసాయి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజా కార్యక్రమాల్లో పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు భగవాన్ సత్య సాయి శతజయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. "భగవాన్ సత్య సాయి బాబా బోధనలు ప్రపంచవ్యాప్తంగా 140 దేశాలకు చేరాయన్నారు. ప్రతి కుటుంబంలో ఆయన ప్రార్థనలు వినిపిస్తున్నాయంటే, ఆయన ఆధ్యాత్మిక ప్రభావం ఎంత విస్తరించిందో అర్థం చేసుకోవచ్చు," అని అన్నారు. విద్య, వైద్యం, తాగునీటి సరఫరా వంటి రంగాల్లో సత్యసాయి ట్రస్ట్ అందిస్తున్న సేవలు లక్షలాది ప్రజలకు జీవితాంతం నిలిచే వరమని కలెక్టర్ పేర్కొన్నారు. రాష్ట్రంలో తాగునీటి కొరత ఉన్న అనేక జిల్లాల్లో సత్య సాయి సిపిడబ్ల్యూ





(%జూౌ%) పథకాలు అమలు చేయడం ద్వారా బాబా సేవలు ప్రజలకు చేరువయ్యాయని వివరించారు. "కేజీ నుంచి ఉన్నత విద్య వరకు విలువల ఆధారిత విద్యను ఉచితంగా అందిస్తూ, విద్యార్థులను సమాజ సేవకు సిద్ధం చేసే వ్యక్తిత్వ వికాసం సత్య సాయి ఆశ్రమం ప్రత్యేకత," అని కలెక్టర్ అన్నారు. దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యార్థులను మరింతగా ప్రోత్సహిస్తూ, వారికి స్ఫూర్తిదాయకంగా ఉండటం బాబా బోధనల మహత్తు అని అన్నారు. అత్యాధునిక వైద్య సౌకర్యాలతో ప్రసిద్ధిగాంచిన సత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో పేదలకు పూర్తిగా ఉచితంగా వైద్యం అందించడం బాబా కరుణా భావానికి ప్రతీక అని కలెక్టర్ పేర్కొన్నారు. "ఇలాంటి సేవా తత్పరత మనందరిలో పెరిగి, సమాజం పట్ల బాధ్యతతో సేవ చేయాలనే స్ఫూర్తి



కలగాలని భగవంతున్ని కోరుకుంటున్నాను," అని కలెక్టర్ తెలిపారు. అనంతరం సత్య సాయి శత జయంతి సందర్భంగా ముగ్గురు మహిళలకు కుట్టు మిషన్లు, ముగ్గురు విద్యార్థులకు నగదు బహుమతిని అందజేశారు.

## ఈ నెల 24 నుంచి 'రైతన్నా... మీకోసం' కార్యక్రమం పటిష్టంగా నిర్వహించాలి

వ్యవసాయంలో పంచ సూత్రాలు, అగ్రిటెక్ పై ప్రతీ రైతు ఇంటికి వెళ్లి అవగాహన కలిగించాలి
సాగులో రైతుల సమస్యలను కూడా తెలుసుకోవాలి
వ్యవసాయ, అనుబంధ రంగ శాఖల అధికారులతో టెలీకాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి

ఏలూరుచీఫ్ బ్యూరో,
నవంబర్, 23 : పల్లె వెలుగు.

జిలాల్లో ఈనెల 24వ తేదీ నుండి 'రైతన్న మీకోసం' కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి వ్యవసాయాధికారులను ఆదేశించారు. 'రైతన్న మీకోసం' కార్యక్రమంపై ఆదివారం సాయంత్రం వ్యవసాయం, అనుబంధ రంగాల అధికారులు, మండల స్థాయి సిబ్బందితో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 24వ తేదీ నుండి డిసెంబర్, 3వ తేదీ వరకు 'రైతన్న మీకోసం' నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈనెల 24వ తేదీ నుడ్చి 29వ తేదీ రకు ద్వారా జిల్లాలోని రైతు సేవా కేంద్రాల అసిస్టెంట్లు, వ్యవసాయ, అనుబంద రంగాల సిబ్బంది రోజుకు 90 రైతుల ఇళ్లను సందర్శించి ప్రతీ రైతుకి వ్యవసాయంలో పంచ సూత్రాలు, అగ్రిటెక్ లపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రతీ రైతు స్మార్ట్ ఫోన్లలో 'రైతన్న మీకోసం' యాప్ ను డౌన్లోడ్ చేయించి, వ్యవసాయంలో ప్రభుత్వం అందించే సమాచారాన్ని ఎప్పటికప్పుడు రైతులకు చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. సాగులో రైతులు



ఎదుర్కొనే సమస్యలు, రైతుల అభిప్రాయాలను తెలుసుకుని యాప్ లో పొందుపరచాలన్నారు. రాబోయే రబీ, ఖరీఫ్, అనంతరం రబీ వ్యవసాయ సీజన్లకు సంబందించిన కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలన్నారు. పంచసూత్రాలను ప్రతి రైతుకే కాకుండా రైతు కుటుంబ సభ్యులకు కూడా అవగాహన కల్పించాలన్నారు. . రైతులతో పాటు పాడి రైతులు, పౌల్ట్రీ, గొర్రెల పెంపకం దారులు, ఆక్వా, ఉద్యాన, సెరీ కల్చర్ రైతలకూ అవగాహన కల్పించాలని, ఈ కార్యక్రమాన్ని రైతు సేవా కేంద్రాల్లోని సిబ్బంది ముందుండి చేపట్టాలన్నారు. . దీంతో పాటు వర్క్‌షాప్‌లు కూడా నిర్వహించాలని,. ప్రతి రైతు సేవా కేంద్రాల్లో కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేసేందులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. డిసెంబర్ నెల సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు జిల్లాలో పాల్గొనే అవకాశం ఉందని, ఆ సమయంలో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అమలు, సిబ్బంది ప్రవర్తన, తదితర అంశాలపై ప్రజలను ముఖ్యమంత్రి నేరుగా వారి అభిప్రాయాలను అడిగే అవకాశం ఉందని, కావున క్షేత్రస్థాయి సిబ్బంది అందుకు సిబ్బందిగా ఉండాలన్నారు.

జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ భాషా, ఉద్యానవన శాఖ అధికారి షాజా నాయక్, మండల స్థాయి వ్యవసాయ, అనుబంద రంగాల సిబ్బంది పాల్గొన్నారు.

## సింగూరు ప్రాజెక్టుకు మరమ్మతులు

నీటిని విడుదల చేస్తూ ప్రాజెక్టు డ్యామేజీ పరిశీలన : ఈఎన్‌సీ అంమ్జాద్ హుస్సేన్

–మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సింగూరు ప్రాజెక్టు డ్యాం ప్రమాదంలో ఉందని, మరమ్మతుల కోసం ప్రభుత్వం నిపుణుల కమిటీ ఏర్పాటు చేసిందని ఇరిగేషన్ జనరల్ ఈఎన్‌సీ అంమ్జాద్ హుస్సేన్, మిషన్ భగీరథ ఈఎన్‌సీ కృపాకర్ రెడ్డి తెలిపారు. శనివారం ఇరిగేషన్, మిషన్ భగీరథ, హెచ్‌ఎండబ్ల్యూఎస్ ఈఎన్‌సీలు సింగూరు ప్రాజెక్టును పరిశీలించి కట్ట డ్యామేజీ, కట్ట కుంగిన ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సింగూరు ప్రాజెక్టు డ్యామేజీ అయ్యింది వాస్తవమేనని అన్నారు. దీనిపై ఆధారపడి మిషన్ భగీరథ, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ సిస్టం నడుస్తుందని తెలిపారు. ఆ రెండు కీలకమైన వాటర్ స్కీమ్స్ పూర్తిగా సింగూరుపై ఆధారపడి ఉందని, కాబట్టి ఇబ్బందులు లేకుండా నిపుణుల కమిటీని ప్రభుత్వం వేసిందన్నారు. ఇరిగేషన్, హైదరాబాద్ మెట్రో వాటర్, ఈఎన్‌సీ కలిసి ప్రాజెక్టును పరిశీలించినట్టు తెలిపారు.

నీటి కెపాసిటీకి తగ్గట్టు డ్యాం డ్యామేజీ పరిశీలన చేస్తూ ఎక్కడి వరకు ప్రాజెక్టు డ్యామేజీ అయ్యిందో తెలుసుకుంటామని, తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా డ్యాం డ్యామేజీ ఎంత వరకు అయ్యిందో ఆ మేరకు మరమ్మతులు చేపడతామని వివరించారు. మొదటగా ప్రభుత్వ అనుమతి తీసుకుని మూడు శాఖలు సమన్వయంతో డ్యామ్‌ను రిపేర్ చేస్తూ విడతల వారీగా పనులు కొనసాగిస్తూ మరమ్మతులు పూర్తి చేస్తామని తెలిపారు. మరో 50 సంవత్సరాల వరకు ప్రాజెక్టుకు రిపేర్లు రాకుండా చర్యలు తీసుకుంటూ



పనులను చేపడతామని, ప్రాజెక్టు కింది భాగం నుంచి రిపేర్ చేస్తామని, పై భాగం నుంచి రిపేర్ చేస్తే కట్ట పాడైపోయే అవకాశం ఉంటుందన్నారు. ప్రాజెక్టు కింద భాగం ఎంత వరకు గట్టిగా ఉందో పరిశీలించి అక్కడి నుంచి ప్రాజెక్టు రిపేర్ చేయాల్సి ఉంటుందని, మరమ్మతులు చేస్తున్న సందర్భంగా రైతులకు సాగుకు, ప్రజలకు తాగుకు నీటి ఇబ్బందులు లేకుండా పనులు చేపడతామని తెలిపారు. మిషన్ భగీరథ, ఇరిగేషన్, వాటర్ వర్క్స్ శాఖలు సమన్వయంతో పని చేస్తూ ఎప్పటికప్పుడు ఉమ్మడి పర్యవేక్షణ చేస్తూ పనులు కొనసాగిస్తామన్నారు.

డిసెంబర్ 1 నుంచి ప్రాజెక్టు పనులు ప్రారంభిస్తాం

డిసెంబర్ 1వ తేదీ నుంచి పనులు ప్రారంభించి జూన్ నెల వరకు పనులు పూర్తి చేయాలని ప్రణాళిక రూపొందించినట్టు అధికారులు తెలిపారు. ఈ పనుల కోసం టెండర్లు పూర్తి అయ్యాయన్నారు. నీటి ఇబ్బందులు రాకుండా ప్రాజెక్టు డ్యామేజీ అంచనా వేసి పనులు ప్రారంభించాలని ఆగామని, రిపేర్ల కోసం ప్రభుత్వం నుంచి అనుమతులు రాగానే అగ్రిమెంట్ చేసి పనులను ప్రారంభిస్తామన్నారు. సింగూరు పూర్తి కెపాసిటీ 29.9 టీఎంసీలు ఉండగా కట్ట బలహీనంగా ఉండటంతో ప్రస్తుతం 16.5 టీఎంసీలు నిల్వ ఉంచినట్టు వివరించారు. బర్మ్ లెవల్ 518 ఉంటుంది. అక్కడ కూడా 9 టీఎంసీల నీరు నిలువ ఉంటుందన్నారు. అక్కడి వరకు నీటిని విడుదల చేసి డ్యాం డ్యామేజీని అంచనా వేస్తామని, సింగూరు ప్రాజెక్టు కట్ట నాలుగు ప్లేస్‌లలో డ్యామేజీ అయ్యిందన్నారు. కట్ట 800 మీటర్లు కంప్లీట్ జారీ పోయిందని, అదే విధంగా కట్ట మొత్తం 6.5 కిలోమీటర్లు మొత్తం కుంగిపోయిందని తెలిపారు. ప్రస్తుతానికి కట్టకు ఎలాంటి ప్రమాదం లేదని అన్నారు. అలాగే, ప్రాజెక్టు నుంచి రైతులకు సాగుకు నీరిచ్చే కాలువకు రిపేర్ చేస్తామని, ఆ పనులు కూడా వీటితో పాటు ప్రారంభిస్తామని తెలిపారు. సింగూరు కెనాల్ నుంచి 40వేల ఎకరాలకు మాత్రమే సాగునీరు అందిస్తామని, వారికి సరఫరా చేసేందుకు పంపింగ్ ద్వారా నీటిని అందించవచ్చన్నారు. ప్రాజెక్టును పరిశీలించిన వారిలో హెచ్‌ఎండబ్ల్యూఎస్ టెక్నికల్ డైరెక్టర్ సుదర్శన్, డిజైన్ చీఫ్ ఇంజనీర్ సత్యనారాయణ రెడ్డి, హెచ్‌ఎండబ్ల్యూఎస్ సీజీఎం బ్రిజేష్, సంగారెడ్డి చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్, ఎస్ఈ పోచమల్లు ఉన్నారు.

# రెచ్చిపోయిన వైసీపీ నేత




**అనంతపురం,నవంబరు 23 :** అనంతపురం పట్టణంలో వైసీపీ నేత సత్యనారాయణ రెడ్డి హాల్‌చల్ చేశారు. ఓ ప్రైవేట్ హాస్పిటల్‌ను ఆయన ధ్వంసం చేయించినట్లు ప్రచారం జరుగుతోంది. ఆస్పత్రిని అప్పగించాలని దాదాపు 30 మంది రౌడీమూకలతో బాధితురాలు, మహిళ లాయర్ శ్రీలతను సత్యనారాయణ రెడ్డి బెదిరించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఆస్పత్రిని ఆయన తన అనుచరులతో ధ్వంసం చేసినట్లు వార్తలు వస్తున్నాయి. హాస్పిటల్లోని సీసీ కెమెరాలు పగలగొట్టి ఫర్నిచర్, ఏసీలు, ఐసీయూ అద్దాలు, లిఫ్ట్‌ను పూర్తిగా ధ్వంసం చేశారని ప్రచారం జరుగుతోంది.వైసీపీ మూకల దాడితో దాదాపు రూ.3 కోట్లు నష్టం వచ్చిందని కన్నీరు పెట్టుకున్నారు బాధితురాలు, మహిళ లాయర్ శ్రీలత. అయితే, సాయినగర్‌లోని మూడో క్రాస్‌లో నూతనంగా నిర్మించిన హాస్పిటల్లో భాగస్వాములుగా ఉన్నారు శ్రీనివాసులు, రాఘవేంద్ర రెడ్డి, లాయర్ శ్రీలత, వైసీపీ నేత, లాయర్ సత్యనారాయణ రెడ్డి. సదరు హాస్పిటల్ నిర్మించిన తర్వాత తనకే అప్పగించాలని భాగస్వాములపై బెదిరింపులకు సత్యనారాయణ రెడ్డి దిగినట్లు సమాచారం. మరో మూడు రోజుల్లో హాస్పిటల్ ప్రారంభిస్తున్నామని.. ఈ సమయంలో హాస్పిటల్‌ను ధ్వంసం చేశారని బాధితురాలు, మహిళ లాయర్ శ్రీలత ఆవేదన వ్యక్తం చేశారు. అయితే సత్యనారాయణ రెడ్డిపై బాధితురాలు అనంతపురం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది.

# రైవాడ డ్యామ్‌లో పడవ బోల్తా ముగ్గురు మృతి



**అల్లూరి సీతారామరాజు జిల్లా, నవంబర్ 23:** అనంతగిరి మండలంలో తీవ్ర విషాదం నెలకొంది. జీనబాడు సమీపంలోని రైవాడ డ్యామ్‌లో ఓ పడవ బోల్తాపడి.. ముగ్గురు వ్యక్తులు గల్లంతయ్యారు. ఈ ఘటనలో ఇప్పటివరకూ ఒకరి మృతదేహం లభించగా.. మిగిలినవారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు అధికారులు. ప్రమాదానికి ముందు పడవలో మొత్తం నలుగురు వ్యక్తులు ప్రయాణిస్తున్నారు. అయితే, ప్రమాదవశాత్తూ పడవ బోల్తాపడగా ముగ్గురు గల్లంతయ్యారు.కేవలం ఒక్కరు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు, గత ఈతగాళ్లు ఘటనా స్థలానికి చేరుకున్నారు. గాలింపు చర్యలు చేపట్టగా ఒకరి మృతదేహం లభించింది. మరో ఇద్దరి ఆచూకీ కోసం ప్రయత్నిస్తున్నారు పోలీసులు. అయితే, గల్లంతైన వారిని అధికారి గోవిందనాయుడు, అరసాడ ప్రదీప్, రాయగడ శరత్ గా గుర్తించారు. వారంతా సివిని గ్రామానికి చెందినవారిగా తెలుస్తోంది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. మరోవైపు బాధిత కుటుంబాలు, బంధుమిత్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

# ఏలూరు జిల్లాలో పర్యటించనున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



**ఏలూరు, నవంబర్ 23:** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఏలూరు జిల్లాలో పర్యటన ఖరారైంది. సోమవారం మధ్యాహ్నం ఏలూరు జిల్లా ద్వారకా తిరుమల మండలం ఐ.ఎస్. జగన్నాధ పురంలో కొలువు తీరిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని ఆయన దర్శించుకుని.. ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అనంతరం ఆలయ అభివృద్ధి పనులకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేయనున్నారు. ఆ తర్వాత ఐఎస్ జగన్నాధపురంలో మ్యాజిక్ డ్రైన్ పనులకు ఆయన శంకుస్థాపన చేస్తారు.అంతకు ముందు సోమవారం ఉదయం 10 గంటలకు విమానంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. రాజమండ్రి ఎయిర్ పోర్ట్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గం ద్వారా మధ్యాహ్నం 12. 00 గంటలకు ఆయన ఐ.ఎస్. జగన్నాధపురం చేరుకుంటారు. ఇక్కడి కార్యక్రమం పూర్తయిన తర్వాత రోడ్డు మార్గం ద్వారా మళ్లీ రాజమండ్రి ఎయిర్‌పోర్ట్‌కు పవన్ కల్యాణ్ బయలుదేరి వెళ్తారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటన నేపథ్యంలో ద్వారకా తిరుమల మండలం ఐఎస్ జగన్నాధపురంతోపాటు పరిసర ప్రాంతాల్లో భారీ భద్రతను ఏర్పాటు చేశారు.

# అంధ మహిళల క్రికెట్ టీమ్‌ను అభినందించిన సీఎం చంద్రబాబు లోకేశ్



**అమరావతి, నవంబర్ 23:** అంధుల టీ 20 వరల్డ్ కప్‌లో భారత్ ఘన విజయం సాధించింది. ఆదివారం నేపాల్‌లో జరిగిన ఫైనల్స్‌లో భారత్ 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి వరల్డ్ కప్‌ను కైవసం చేసుకుంది. ఈ నేపథ్యంలో ఈ టీమ్‌కు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ .. కంగ్రాట్స్ చెప్పారు. ఈ మేరకు తమ ఎక్స్ ఖాతాల వేదికగా వేర్వేరుగా స్పందించారు.అంధ మహిళల క్రికెట్ టీమ్‌ను అభినందించిన సీఎం చంద్రబాబు , లోకేశ్నేపాల్‌లో జరిగిన ఫైనల్స్‌లో భారత్ 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి వరల్డ్ కప్‌ను కైవసం చేసుకుంది. ఈ ఘన విజయంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ స్పందించారు.

# రిజర్వేషన్ల జోరు సంక్రాంతి కష్టాలు షురూ



సంక్రాంతి పండుగ వస్తోందంటే చాలు.. తెలుగు ప్రజల్లో ఎక్కడలేని జోష్ వస్తుంది. ఇక ఏపీలో ఈ పండుగకు ఉన్న ప్రాధాన్యమే వేరు. సంక్రాంతి ముగ్గులు, కోడి పందేలు, ఎడ్ల పందేలు, పతంగులెగరేయటం వంటివి పోటాపోటీగా సాగుతుంటాయి. ఉపాధి నిమిత్తం దూరప్రాంతాలకు వెళ్లిన వారూ.. ఈ పండుగ కోసం సొంతూళ్లకు చేరుకోవడం ఆనవాయితీగా వస్తోంది. దీంతో ఈ సారి చాలాముందే ప్రయాణికులు తీవ్రంగా రవాణా కష్టాలను ఎదుర్కొంటున్నారు. బస్సులు, రైళ్లు సహా విమానాల్లోనూ రిజర్వేషన్లు దాదాపుగా ఇప్పటికే పూర్తయ్యాయి. ఇక ప్రైవేట్ ట్రావెల్స్.. ఇదే అదనుగా భావించి విపరీతంగా ఛార్జీలను పెంచేస్తున్నాయి.500 దాటిన వెయిటింగ్ లిస్ట్ 2026 జనవరి 14న సంక్రాంతి పండుగ. దానికి ముందు రోజు భోగి. అంతకముందు 10, 11వ తేదీన రెండో శనివారం, ఆదివారం సెలవులు కావడంతో.. 9వ తారీఖు నుంచే ప్రయాణికులు పోటీపడి టికెట్లు బుకింగ్స్ చేసుకుంటున్నారు. దీంతో హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని ప్రముఖ ప్రాంతాలకు వెళ్లే రైళ్లలో ఇప్పటికే రిజర్వేషన్లు పూర్తై.. భారీగా వెయిటింగ్ లిస్ట్ చూపిస్తోంది. కొన్ని ముఖ్యమైన రైళ్లలో ఈ వెయిటింగ్ లిస్ట్ ఏకంగా 500 దాటేసింది. టికెట్ లభించే అవకాశం లేని మరికొన్ని రైళ్లలో 'రిగ్రెట్' అని కనిపిస్తోంది. బస్సుల్లోనూ ఇదే తరహా పరిస్థితి నెలకొంది.హైదరాబాద్ నుంచి విజయవాడ, గుంటూరు, విశాఖపట్నం, ఒంగోలు, నెల్లూరు, నరసాపురం, కాకినాడ, రాజమండ్రి మొదలగు ప్రముఖ ప్రదేశాలకు జనవరి 9-13 వరకు వెయిటింగ్ లిస్ట్ పూర్తైంది. హైదరాబాద్ నుంచి తిరుపతి, చిత్తూరుకు వెళ్లే శబరి ఎక్స్‌ప్రెస్‌లోబీ జనవరి 10, 11న, వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్‌లో 10, 12న 'రిగ్రెట్' అని చూపిస్తోంది. వందేభారత్, గరీబ్‌రథ్ వంటి రైళ్లలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. రైళ్లే కాకుండా బస్సుల్లోనూ ప్రయాణాలకు భారీగా డిమాండ్ పెరిగింది. ఆర్టీసీ బస్సుల్లో ఏపీ వైపు వెళ్లే చాలా బస్సుల్లో రిజర్వేషన్లు పూర్తయ్యాయి. ప్రయాణికుల డిమాండ్‌ను సొమ్ము చేసుకుంటూ ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలు విపరీతంగా ఛార్జీలు పెంచాయి. విమానాల్లోనూ. ప్రయాణికుల తాకిడికి విమాన టికెట్ల ధరలకూ రెక్కలొచ్చాయి. జనవరి 10, 11న టికెట్ రేట్లు 50 శాతానికి పైగా పెరిగాయి. హైదరాబాద్ నుంచి రాజమహేంద్రవరానికి విమాన టికెట్ సుమారుగా రూ.4,600 నుంచి రూ.4,900 ఉంటుంది. కానీ, సంక్రాంతి వేళ రూ.7వేల నుంచి రూ.10వేలు దాటింది. వాస్తవానికి ప్రయాణికుల రద్దీ రైల్వే సంస్థ, ఆర్టీసీలు ప్రత్యేక సర్వీసుల ద్వారా రద్దీని నియంత్రిం చాలి. కానీ ఆయా సంస్థలు ఇలాంటి చర్యలేవీ చేపట్టకపోవ డంతో ప్రయాణికులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

# అవసరమైతే రాజకీయ పార్టీ పెడతా: విజయసాయిరెడ్డి



**శ్రీకాకుళం, నవంబర్ 23:** తన రాజకీయ జీవితంపై మాజీ ఎంపీ, మాజీ వైసీపీ నేత విజయసాయిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతానికి తనకు ఏ రాజకీయ పార్టీ పెట్టే ఆలోచన లేదని.. అవసరమైతే పార్టీ పెట్టడానికి తాను వెనకాడబోనని తేల్చి చెప్పారు. తనపై చాలా ఒత్తిళ్లు వచ్చాయని.. వాటికి ఏమాత్రం తలొగ్గలేదని స్పష్టం చేశారు. తన విషయంలో వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ చుట్టూ ఉన్న కోటరీ ఆయన్ని డైవర్ట్ చేస్తోందని అభిప్రాయపడ్డారు. నిబద్ధత లేని వారి మాటలు వినవద్దని ఈ సందర్భంగా వైఎస్ జగన్‌కు విజయసాయిరెడ్డి హితవు పలికారు. ఆదివారం శ్రీకాకుళంలో విజయసాయిరెడ్డి మాట్లాడుతూ.. ఏ రాజకీయ పార్టీ నుంచి తనకు పిలుపు రాలేదన్నారు.ఏపీలో పొట్టి శ్రీరాములు, ఎన్టీఆర్, అన్నమయ్య, అల్లూరి సీతారామరాజు, వైఎస్ఆర్ పేరుతో జిల్లాలు ఉన్నాయని.. కానీ సైరా నరసింహరెడ్గి పేరుతో జిల్లా లేదని గుర్తు చేశారు. కర్నూలు జిల్లాకు సైరా నరసింహారెడ్డి పేరు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజయసాయిరెడ్డి సూచించారు. అలా చేస్తే ఒక స్వాతంత్ర్య సమరయోధుడిని గౌరవించినట్లు అవుతుందన్నారు. శ్రీకాకుళంలో రెడ్డి సంక్షేమ సంఘం భవన నిర్మాణానికి అయ్యే ఖర్చు మొత్తం తానే భరిస్తానన్నారు.చాలా మంది తనపై చాలా సెటైర్లు వేస్తున్నారని.. ఎవరూ ఎన్ని అనుకున్నా తాను ప్రస్తుతం రైతును మాత్రమేనని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో తనకు 20 ఏళ్ల స్నేహం ఉందన్నారు. తాను ఎప్పుడు పవన్ కల్యాణ్‌ను విమర్శించలేదన్నారు. శ్రీకాకుళంలో రెడ్డి సంక్షేమ సంఘం భవన నిర్మాణానికి అయ్యే మొత్తం ఖర్చును తానే భరిస్తానని ఈ సందర్భంగా సాయిరెడ్డి తెలిపారు.

# శాంతి, ప్రేమ, స్వచ్ఛమైన సేవలకు బాబా ప్రతిరూపం



శ్రీ సత్యసాయి జిల్లాలోని పుట్టపర్తిలో శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. భార త ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ (ఆదివారం) శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీ సత్యసాయి బాబా శాంతి, ప్రేమ, స్వచ్ఛమైన సేవలకు ప్రతిరూపమని ప్రశంసించారు. కులం, మతం, ప్రాంతం, దేశాలకు అతీతంగా ఆయన మానవత్వాన్ని చాటిచెప్పారని అన్నారు. బాబా ప్రపంచమంతా ప్రేమను పంచారని, లక్షల మందిని సేవా మార్గంలో నడిపించారని తెలిపారు.తెలుగు గంగ కెనాల్ ద్వారా తమిళనాడులోని చెన్నై ప్రజలకు తాగు నీటిని అందించారని వెల్లడించారు. విద్య, వైద్యం, సామాజిక సేవల విషయంలో శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ కృషి మరువలేనిదని అన్నారు. దేశ విదేశాల్లో బాబా సిద్ధాంతాలు అమలవుతున్నాయని తెలిపారు. ఇక, ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, త్రిపుర గవర్నర్ ఇంద్ర సేనా రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ..' దేవుళ్లు ఎక్కడో ఒకచోట అవతరిస్తారు.సతస్యాయి ఈ పుణ్యభూమిని ఎంచుకున్నారు. చిత్రావతి నది ఒడ్డున పుట్టపర్తిని ఆధ్యాత్మికతకు, దైవత్వానికి నిలయంగా మార్చారు. మావన రూపంలో మనం చూసిన దైవమే సత్యసాయి. ఆయన శత జయంతి సందర్భంగా వారి సేవలను స్మరించుకోవడం అందరి అదృష్టం' అని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ' సత్యసాయిబాబా మనుషుల్లో దేవుడిని చూశారు. బాబా స్ఫూర్తి అందరిలో కనిపిస్తోంది. ప్రేమతో ఏదైనా సాధించ వచ్చని సత్యసాయి బాబా నిరూపించారు. ప్రభుత్వాలు కూడా చేయలేని పనులు సత్యసాయి ట్రస్టు చేసింది' అని అన్నారు.

# ఏపీలో గనుల సీనరేజీ పాలసీ సరళీకృతం



**ఒంగోలు (ప్రకాశం జిల్లా), నవంబర్ 23:** ఒంగోలు పట్టణంలో ప్రకాశం జిల్లా మైన్స్ అండ్ జియాలజి నూతన కార్యాలయ భవన నిర్మాణానికి మంత్రి కొల్లు రవీంద్ర భూమి పూజ నిర్వహించారు. ఏపీలో గనుల సీనరేజీ పాలసీ తెస్తున్నామని.. అన్ని జిల్లాల్లో మైనింగ్ కార్యాలయాలు నిర్మిస్తామని ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు.అనంతరం మాట్లాడిన మంత్రి కొల్లు రవీంద్ర పలు అంశాలు ప్రస్తావించారు. 'జగన్ ప్రభుత్వంలో మైనింగ్‌లో దోచుకున్నారు. గత ప్రభుత్వంలో మైనింగ్‌పై ఆధారపడిన వాళ్లకి ప్రతిరోజు దిన దిన గండంగా గడిచింది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పారదర్శకంగా ముందుకెళ్తున్నాం. వైసీపీ ప్రభుత్వంలో బలవంతంగా లాక్కున్న మైన్స్‌ని తిరిగి ప్రారంభించాం. ఉచిత ఇసుక పాలసీ విధానాన్ని రాష్ట్రంలో అమలు చేస్తున్నాం. ఇసుక అందుబాటులో లేని ప్రాంతాలకు కూడా సరఫరా చేస్తున్నాం.' అని మంత్రి తెలిపారు.విశాఖలో జరిగిన సమ్మిట్‌లో రికార్డు స్థాయిలో పెట్టుబడులు వచ్చాయని మంత్రి కొల్లు రవీంద్ర గుర్తు చేశారు. 'గత ఐదేళ్లలో వచ్చిన పెట్టుబడులను తరిమేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పెట్టుబడిదారులకు సీఎం చంద్రబాబు తిరిగి నమ్మకం కలిగించారు. ప్రకాశం జిల్లాలో కూడా పెద్ద ఎత్తున ప్రాజెక్టులు రాబోతున్నాయి. వచ్చిన పెట్టుబడులతో రాష్ట్ర ముఖచిత్రమే మారిపోతుంది. గనుల సీనరేజీ పాలసీని గత ప్రభుత్వంలో తీసుకువచ్చారు.దాన్ని సరళీకృతం చేస్తాం. నకిలీ మద్యం వ్యవహారం దురదృష్టకరం. ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చెయ్యాలని దురుద్దేశంతో నకిలీ మద్యం తయారు చేశారు. మద్యంలో గతంలో వాళ్ళు చేసిన స్కాం బయటకి తీస్తున్నాం. కీలకమైన వ్యక్తుల అరెస్టులు జరుగుతున్నాయి. నకిలీ మద్యం కేసులో సిట్ విచారణ జరుగుతోంది. అందులో ఎంతటి వారున్నా వదిలిపెట్టే సమస్య లేదు. మద్యం షాపుల్లో బార్ కోడ్ స్కానింగ్ పెట్టాం. బార్ కోడ్ స్కానింగ్ పెట్టిన తరువాత నకిలీ బాటిల్స్ బయటపడలేదు.' అని మంత్రి చెప్పారు.కార్యక్రమంలో మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్, బి.ఎన్.విజయ్ కుమార్, ఉగ్ర నరసింహ రెడ్డి, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రాంబాబు రాజు, మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య తదితరులు పాల్గొన్నారు.

# మావోలను కస్టడీకి కోరుతున్న బెజవాడ పోలీసులు



విజయవాడ, నవంబర్ 23: బెజవాడ పోలీసులకు చిక్కిన మావోయిస్టులను వారం రోజులు కస్టడీ కోరేందుకు విజయవాడ పోలీసులు సమాయత్తమవుతున్నారు. మావోల కదలికలు, తదితర సమాచారం సేకరించేందుకు, దీనిపై లోతైన విచారణ జరపటానికి పోలీసులు ఈ నిర్ణయానికి వచ్చారు. కృష్ణాజిల్లా పోలీసులు అరెస్ట్ చేసిన మొత్తం 28 మంది మావోయిస్టులను 3 దఫాలుగా పోలీసులు కస్టడీ కోరనున్నారు. మొదటగా 10 మందిని కస్టడీ కోరుతూ రేపు పిటిషన్ వేయనున్నారు.ఇలా ఉండగా, కృష్ణా జిల్లా పోలీసులు గత కొద్ది రోజులుగా నిర్వహించిన భారీ ఆపరేషన్‌లో మొత్తం 28 మంది మావోయిస్టు నేతలు, క్యాడర్‌లను అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. వీరిలో నలుగురు సీనియర్ మావో నాయకులు కూడా ఉన్నారు. ఇప్పుడు పోలీసులు ఈ నలుగురి సహా మొత్తం 28 మందినీ పోలీస్ కస్టడీకి తీసుకోవడానికి సిద్ధమవుతున్నారు. త రెండు నెలలుగా ఏపీలో మావోయిస్టు కార్యకలాపాలు తగ్గినట్టు కనిపించినా, లోపల రీ-ఆర్గనైజేషన్ జరుగుతోందన్న నిఘా రిపోర్టులు ఆధారంగా గ్రే హౌండ్స్, ఏపీ స్పెషల్ పార్టీ, ఆక్టోపస్ బృందాలు కలిసి స్పెషల్ ఆపరేషన్ నిర్వహించాయి. పాడేరు డిపో నుంచి వివిధ సర్వీసులను కుదించారు. నైట్ హాల్ట్ బస్సులను మండల కేంద్రాలకే పరిమితం చేశారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలకు వెళ్లే ఉచిత బస్సును అవుట్ పోస్టు వరకే నడిపేందుకు అనుమతి ఇచ్చారు. ఈ క్రమంలో భద్రాచలం, రంపచోడవరం సర్వీసులు రద్దు చేసినట్లు అల్లూరి జిల్లా రవాణా అధికారి శ్రీనివాసరావు ప్రకటన విడుదల చేశారు.తాజా అరెస్టులతో ..(నవంబర్ 24) మొదటి దఫాలో మొదటి 10 మంది కోసం కోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నారు.అరెస్టయిన వారిలో రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు ఉన్నారు. వీరి ద్వారా మావోల రహస్య స్థావరాలు, ఆయుధ డంపులు, ఫైనాన్స్ ఛానెల్లు, కొత్త రిక్రూట్‌మెంట్ నెట్‌వర్క్ గురించి లోతైన సమాచారం సేకరించాలి. ఇటీవల ఏపీ-తెలంగాణ-ఒడిషా-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో మావోల కదలికలు పెరిగాయన్న నిఘా నివేదికలు ఉన్నాయి. ఈ తరుణంలోనే పోలీసులు దీనిపై లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.నవంబర్ 24 : మొదటి బ్యాచ్ %-% 10 మంది, నవంబర్ 26, 28 తేదీల్లో మిగతా 18 మందిని కస్టడీకి కోరబోతున్నారు. అరెస్టయిన వారిలో మహిళలు, విద్యార్థులు, మాజీ ఉద్యమకారులు కూడా ఉన్నారని, వీరంతా కృష్ణా-గుంటూరు-పశ్చిమ గోదావరి జిల్లాల్లోని అటవీ ప్రాంతాల్లో దాగి ఉంటూ పార్టీ పనులు చేస్తున్నారని పోలీసులు తెలిపారు.

# నంద్యాల జిల్లా వ్యాప్తంగా 07 పోలీస్ స్టేషన్ల పరిధిలలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహణ





**అనుమానితులు,నేర చరిత్ర గలవారు,**
**రౌడీ షీటర్ల ఇళ్లలో సోదాలు.**
**సరైన ధ్రువపత్రాలు లేని 10 వాహనాలు, 145 (180) ఎం ఎల్ అక్రమ మద్యం బాటిల్లు స్వాధీనం**
**ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకు, నేర నియంతరణ కొరకే ఈ ఆపరేషన్స్**
**పోలీస్ వారి తక్షణ సహాయం కొరకు 112 టోల్ ఫ్రీ నంబర్ కు కాల్ చేసి సహాయం పొందవచ్చు**

**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్**

నంద్యాల జిల్లా వ్యాప్తంగా ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకు శాంతిభద్రతల పరిరక్షణ నేర నియంత్రణ కొరకు జిల్లా వ్యాప్తంగా కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించాలన్న జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపిఎస్ ఆదేశాలమేరకు ఆయా సబ్ డివిజన్ పోలీస్ అధికారుల సూచనలతో జిల్లా వ్యాప్తంగా 07 పోలీస్ స్టేషన్ ల పరిధిలలో ఈ ఆపరేషన్స్ నిర్వహించడం జరిగింది. కార్డెన్ అండ్ సెర్చ్ చేసిన పోలీస్ స్టేషన్స్ వివరాలు,1.నంద్యాల మొదటి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని బయటిపేట .2.పాణ్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని సుగాలిమెట్ట గ్రామం .3.ఆత్మకూరు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అమలాపురం గ్రామం. 4.వెలుగోడు పోలీస్ స్టేషన్ పరిధిలోని మోత్కూరు గ్రామం .5.జూపాడుబంగ్లా పోలీస్ స్టేషన్ పరిధిలోని పారుమంచాల గ్రామం . 6.రేవనూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని కలుగోట్ల గ్రామం ..ప్యాపిలి పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్దపొదిల్లా గ్రామం,మొదలగు ప్రాంతాలలో ఆయా పోలీస్ స్టేషన్ అధికారుల ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్స్ నిర్వహించారు . సరైన ధ్రువపత్రాలు లేని 10 మోటార్ సైకిళ్లతో పాటు అక్రమ మద్యం కలిగి ఉన్న వ్యక్తులను స్వాధీనంలోనికి తీసుకుని వారి వద్ద నుండి సుమారు 145 (180) క్వాటర్ బాటిల్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణ మరియు నేరాలను నివారించడమే లక్ష్యంగా మరియు గ్రామాలలో ఎలాంటి గొడవలు అల్లర్లు జరగకుండా నివారించుటకు పోలీసులు ప్రజల కొరకు ఉన్నారనే భరోసా కల్పించడం కొరకు ఈ కార్డెన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ఈ సెర్చ్ ఆపరేషన్ లో పోలీస్ అధికారులు మరియు సిబ్బంది బృందాలుగా ఏర్పడి గ్రామంలోని అనుమానితులు, నేర చరిత్ర గల వారి ఇళ్లలో సోదాలు నిర్వహించి అక్రమ మద్యం కలిగి ఉన్న వ్యక్తులను అరెస్టు చేసి క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకోవడంతో పాటు సరైన ధ్రువపత్రాలు లేని మోటార్ సైకిలను స్వాధీనం చేసుకోవడం జరిగినది. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా ప్రతి ఒక్కరూ మోటార్ సైకిల్ పై ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ ధరంచనిచో జరిగే ప్రమాదములు మరియు ఆటోలలో ప్రయాణికులను పరిమితికి మించి రవాణా చేయడంవలన కలుగు ప్రమాదములు, ఓవర్ స్పీడ్, డ్రైవింగ్ లైసెన్స్, వాహనము యొక్క ఆర్.సి మరియు ఇన్సూరెన్స్ యొక్క ప్రాధాన్యత మరియు డయల్ యువర్ 112 కాల్ యొక్క ప్రాధాన్యత గురించి,తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఏవరైనా చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, పోలీసు అధికారులు హెచ్చరించారు. కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ లు నిరంతరం కొనసాగుతుంటాయని పేర్కొన్నారు.

## గర్భధారణ సమయంలో మధుమేహం పై అవగాహన

**-డాక్టర్. ఎ అరుణ కుమారి**
**ఎంబీబీఎస్ డి జి ఓ ఎఫ్ఏజీఈ**
**ఇన్ ఫర్టిలిటీ స్పెషలిస్ట్ గోల్డ్ మెడల్**
**నెరవాటి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నంద్యాల**



**నంద్యాల . నవంబరు 23 . (పల్లె వెలుగు ):** గర్భధారణ సమయంలో మధుమేహం ముందుగా ఉంటే టైప్ బి1 లేదా టైప్ బి 2 డయాబెటిస్ అనేది గమనించాలి మొదటిసారి గర్భధారణతో నిర్ధారణ అయితే గర్భధారణ మధుమేహం ను అది సూచిస్తుంది దీనివలన జనన లోపాలు గుర్రపు వాతము వంటి సమస్యలు గర్భిణీలో కనపడవచ్చు . సి సెక్షన్ అవసరం మరియు భవిష్యత్తులో టైప్ బి2 డయాబెటిస్ వచ్చే అవకాశం పెరుగుతుందని డాక్టర్. ఎ అరుణ కుమారి అన్నారు.అలానే శిశువుల పుట్టుకతో వచ్చే లోపాలు సగటు కంటే పెద్దగా పుట్టడం జీవితంలో తర్వాతి దశలో టైప్ టు మధుమేహం వచ్చే ప్రమాదం పెరుగుతుంది. సిఫారసులు గర్భధారణ కన్నా ముందరే మధుమేహం గనక ఉంటే రక్తంలోని చక్కెర స్థాయిలు నియంత్రించుకోగలగాలి దీనివలన పుట్టుకతో వచ్చే లోపాలు నివారించవచ్చు ప్రతిరోజు 5 ఏమ్జీ ఫోలిక్ యాసిడ్ మాత్రలను వాడవలసి ఉంటుంద. గర్భధారణ సమయంలో వైద్యుని పర్యవేక్షణలో ఉండాలి రక్తంలోని చక్కర స్థాయిలు నియంత్రణలో ఉండాలి ఆరోగ్యకరమైన జీవనశైలి ఎంతో ఉపయోగపడుతుంది క్రమం తప్పని శారీరక శ్రమ ఆరోగ్యకరమైన భోజనం అనుసరించాలి ఆహారం వ్యాయామం సరిపోకపోతే వైద్యులు సూచించిన మందులు వాడవలసి ఉంటుంది క్రమం తప్పని తన కీలక వెళ్ళవలసి ఉంటుంది ప్రసవం తర్వాత కూడా షుగర్ పరీక్షలు చేయించుకోవలసి ఉంటుంది.

## జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా కిమ్స్ లో పాత్రికేయులకు ఉచిత గుండె వైద్య పరీక్షలు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

జాతీయ పత్రికా దినోత్సవాన్ని పురస్కరించుకుని కర్నూలు నగరంలోని కిమ్స్ (KIMS) ఆసుపత్రిలో ఆదివారం పాత్రికేయుల కోసం ప్రత్యేక ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కిమ్స్ ఆసుపత్రి మరియు సమాచార పౌర సంబంధాల శాఖ (I&PR) సంయుక్త ఆధ్వర్యంలో ఈ శిబిరం జరిగింది. ఈ సందర్భంగా కిమ్స్ ఆసుపత్రి కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డా. అరుణ కురుకుండు (MBBS, MD, DrNB) మాట్లాడుతూ.. సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్న మీడియా మిత్రుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ ఉచిత శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు గుండె సంబంధిత పరీక్షలను ఉచితంగా నిర్వహించి, వారికి తగు వైద్య సూచనలు అందజేశారు.ఈ శిబిరంలో బీపీ, షుగర్ టెస్ట్, ఈసీజీ (ECG ), 2డి ఎకో, సీరం క్రియోటినిన్, లిపిడ్ ప్రొఫైల్ వంటి పరీక్షలను పూర్తిగా ఉచితంగా నిర్వహించారు. అలాగే వైద్యులు సూచించిన ఇతర ఓపీ (OP) పరీక్షలపై 50 శాతం రాయితీని అందించినట్లు ఆసుపత్రి నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కే ఎం భాష మార్కెటింగ్ మేనేజర్ , ఆనంద్ హాస్పిటల్ మేనేజర్ మరియు , పల్లె వెలుగు కర్నూలు బ్యూరో యుజెఎఫ్ నగర అధ్యక్షుడు పి.నాగేంద్రుడు ,జయరాజు , శివ,నగరానికి చెందిన పలువురు జర్నలిస్టులు పాల్గొని వైద్య సేవలను వినియోగించుకున్నారు.

## జిల్లావ్యాప్తంగా రౌడీ షీటర్లకు నేరచరిత్ర గలవారికి పోలీసు అధికారుల కౌన్సిలింగ్


**నేరాలకు స్వస్తి పలకండి**
**లేదంటే కఠిన చర్యలు తప్పవు**



**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్**

నంద్యాల జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, నేరప్రవృత్తిని అరికట్టే చర్యలు తీసుకోవాలన్న జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపిఎస్ ఆదేశాలమేరకు జిల్లా పోలీసు అధికారులు వారి వారి పోలీస్ స్టేషన్ల పరిధిలోని రౌడీ షీటర్లు, నేరచరిత్ర కలిగిన వ్యక్తులకు నేడు కౌన్సిలింగ్ నిర్వహించారు. కౌన్సిలింగ్ హాజరైన నేరచరిత్ర గల వ్యక్తులకు, చట్టాన్ని గౌరవించి సత్ప్రవర్తనతో జీవించాలని అధికారులు సూచించారు. చట్టానికి విరుద్ధంగా నడుచుకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమాజంలో మంచి పేరు సంపాదిస్తూ కుటుంబాల భవిష్యత్తు కోసం మార్పు అవసరమని వివరించారు. “చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలి. మళ్లీ నేరాల్లో పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవు” అని స్పష్టం చేశారు.

## పట్టణంలో చోరీ







**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్**

పట్టణంలోని స్థానిక తెలుగుపేటలో సుబ్రమణ్యం అనే వ్యక్తి ఇంట్లో నిన్న అర్ధరాత్రి చోరీ జరిగింది. తెల్లవారు ఇంటి పైన నిద్రించిన ఇంటి యజమానులు కిందికి వచ్చి ఇంటి వాకిలి తెరిచేసరికి బీరువాలోని బట్టలు వస్తువులు చెల్లాచెదురుగా పడటంతో ఇంటి యజమానులు ఆశ్చర్యపోయారు. పరిస్థితి గమనించి ఇంట్లో దొంగతనం జరిగినట్లు ఇంటి యజమానులు గుర్తించారు. వెంటనే వన్ టౌన్ పోలీస్ వారిని ఆశ్రయించారు క్లూస్ టీం వచ్చి వేలిముద్రంలో స్వీకరించినట్టు సమాచారు.ఇంట్లో బంగారు తో పాటు పావు కేజీ వెండి, 50 వేల రూపాయల నగదు చోరీకి గురైనట్టు ఇంటి యజమానులు సుబ్రహ్మణ్యం పోలీసులకు తెలిపారు. ఇంటి యజమానులు దాపెట్టిన బీరువా బీగము ఎక్కడుందో గుర్తించి అదే బీగంతో బీరువా తెరవడంతో తెలిసిన వాళ్ళ పనేనా అనే అనుమానం వ్యక్తం అవుతోంది. బాధితుడిచ్చిన ఫిర్యాదు మేరకు వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## సాయి వేడుకలకు అధికారుల డుమ్మా



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు నవంబర్ 24 :** భగవాన్ సాయిబాబా జన్మదిన వేడుకలను నిర్వహించాలన్న ప్రభుత్వ ఆదేశాలను అధికారులు తుంగలో తొక్కారు. మండల స్థాయి అధికారులు అందరూ వేడుకలకు హాజరుకావాలని మండల పరిషత్ కార్యాలయం నుండి అధికారులకు సమాచారం పంపడం జరిగింది. ఆదివారం బండి ఆత్మకూరు ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన బాబా వేడుకలకు ఒకరిద్దరు మినహాయించి అధికారులు ఎవరూ కూడా హాజరు కాలేదు. రెండు రోజుల క్రితమే బండి ఆత్మకూరు మండలానికి స్పెషల్ ఆఫీసర్ గా నియామకమైన ఏవో శ్యామల అంగన్వాడి సూపర్వైజర్ రమాదేవి పాల్గొన్నారు. సాయిబాబా చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కూడా ఇందులో పాలుపంచుకోవాలని పార్టీ సూచించినప్పటికీ, ఒక మండల తెలుగుదేశం పార్టీ ముమ్మడి కృష్ణారెడ్డి తప్ప ఎవరూ కూడా హాజరు కాలేదు.

## ప్రేమ, సేవలే నిజమైన ఆధ్యాత్మికత

**డిప్యూటీ కమిషనర్ సతీష్‌కుమార్ రెడ్డి**
**సేవ, దయ, సమానత్వం బాబా బోధనలు**
**యువతలో సేవాభావం పెంపొందాలి**
**మానవ విలువలు సమాజ శక్తి**





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

ప్రేమ, సేవలే నిజమైన ఆధ్యాత్మికత అన్న శ్రీ సత్య సాయి బాబా సందేశాన్ని యువత ముందుకు తీసుకెళ్లాలని డిప్యూటీ కమిషనర్ సతీష్‌కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం శ్రీ సత్య సాయి బాబా జయంతి సందర్భంగా నగరపాలకలో బాబా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ సతీష్ మాట్లాడుతూ.. మానవతా విలువలను ప్రతి ఒక్కరూ తమ జీవనశైలిలో పాటించాలన్న బాబా బోధనలు నేటి సమాజానికి అవసరమని పేర్కొన్నారు. “సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింస” వంటి మానవ విలువలను అమలులో పెట్టడం ద్వారా సమాజం మరింత సాత్వికంగా మారుతుందని అన్నారు. సేవ భరతీయ సంస్కృతిలో అత్యున్నతమైన ధర్మమని, పేదలు%-%, లహీన వర్గాల పట్ల ప్రేమ, దయ చూపడం బాబా జీవిత సారాంశమని ఆయన తెలిపారు. యువత సేవా మార్గంలో ముందుండి సమాజ మార్పుకు దోహదపడాలని డిప్యూటీ కమిషనర్ సూచించారు. కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, ఆర్ఐ తిప్పన్న, సిబ్బంది వినోద్, గోవిందు, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన దివ్యాంగుల కొలతర కార్యక్రమం



**పల్లె వెలుగు నంద్యాల**

భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి సత జయంతి వేడుకల సందర్భంగా భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో నంద్యాల పట్టణం నందలి ఆయుష్ యోగా కేంద్రంలో ఈరోజు దివ్యాంగులకు కృత్రిమ అవయవానుల కొరకు 120 మంది హాజరు కాగా ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఎం ఎండి ఫిరోజ్ , లాయర్ తులసి రెడ్డి, రోటరీ మాజీ గవర్నర్ కందుకూరు శ్రీరామమూర్తి, కౌన్సిలర్ ఖండే శ్యామ్సుందర్ లాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారు పేదలకు కార్పొరేట్ ఆస్పత్రి మరియు ఉచిత విద్య మంచినీటి సౌకర్యం మొదలవునవి చేసిన గొప్ప మహనీయులు ఆ మార్గంలో నడుస్తున్న భారత్ వికాస్ పరిషత్ అధ్యక్షులు ఖండే ఆనంద్ గురూజీని మరియు కార్యవర్గ సభ్యులను అభినందిస్తూ కృత్రిమ అవయంల కొరకు సుమారు 120 మందికి ఉచితంగా వారికి కొలతలు తీసుకొని సుమారు 12 లక్షల రూపాయల కార్యక్రమాన్ని చేపట్టి చుట్టుపక్కల జిల్లాల నుండి విచ్చేసిన వారికి అందరికీ ఉచితంగా అందించడం అనేది అభినందించ విషయం అని తెలియజేశారు . లాయర్ తులసి రెడ్డి మాట్లాడుతూ భారత్ వికాస్ పరిషత్ చేపడుతున్నారు బ్రోకర్ బృహత్తర కార్యక్రమంలో నేను ప్రతి సంవత్సరము 50వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేస్తానని తెలియజేస్తూ ఎంతోమందిని నిర్భాగ్యులకు బడుగు బలహీన వర్గాల వారికి చేయూతగా ఉండి భారతదేశం యొక్క విలువలను తెలియజేసే విధంగా పాఠశాల యందు వ్యాసరచన పోటీలు క్విజ్ పోటీలు ఏర్పాటు చేస్తున్నందుకు చాలా సంతోషం అన్నారు . కౌన్సిలర్ కంటే శ్యాంసుందర్ లాల్ మాట్లాడుతూ యోగాకే పరిమితం కాకుండా రోటరీ క్లబ్ లైన్స్ క్లబ్ లాంటి స్వచ్ఛంద సంస్థల లాంటి ఒకటైన భారత్ వికాస్ పరిషత్ అధ్యక్షునిగా ఆనంద్ గురూజీ ఎన్నికైనప్పటి నుండి సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు.

# మెగా డి. ఎస్. సి. ద్వారా ఎమ్మికైన ఉర్దూ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించిన " జమీతె ఉలమ హీంద్"నాయకులు

## ముఖ్య అతిథిగా పాల్గొన్న నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. ఎమ్. డి. ఫెరొజ్



**పల్లె వెలుగు నంద్యాల రూరల్**

జమీతె ఉలమ హీంద్ నంద్యాల జిల్లా అధ్యక్షులు డా. అబ్దుల్ హాఖ్ అవార్డు గ్రహీత హాఫీజ్ అంజద్ బాష సిద్దిఖి అధ్యక్షతన స్థానిక ముల్లాన్ పేట ఉర్దూ హై స్కూల్ లో మెగా డి. ఎస్. సి ద్వారా ఎంపికైన ఉర్దూ అభ్యర్థుల కు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.. ముఖ్య అతిథిగా టి. డి. పి. నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. ఎమ్. డి. ఫెరొజ్ పాల్గొన్నారు. వ్యాఖ్యతగా సి. అబ్దుల్ అజీజ్ వేవహరించారు. ఈ సందర్భంగా హాఫిజ్ అంజద్ బాష సిద్దీఖి మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ ఉభయ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఆదేశాల మేరకు మెగా డి. ఎస్. సి ద్వారా ఎంపికైన ఉర్దూ అభ్యర్థుల కు ఈ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.. సమాజం లో ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని, సమాజ నిర్మాణం లో ఉపాధ్యాయుల పాత్ర ముఖ్యమైనది గా అన్నారు... తరగతి గది లో సమాజ నిర్మాణం చేసే సత్తా ఉపాధ్యాయల కు మాత్రమే ఉంటుందన్నారు.. ముఖ్య అతిథిగా పాల్గొన్న టి. డి. పి నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి, యువ నాయకుడు ఎన్. ఎమ్. డి. ఫెరొజ్ మాట్లాడుతూ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్. ఎమ్. డి. ఫారూఖ్ కృషి తొ మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ ఆఫ్ మైనారిటీస్ తరుపున జొయ ఉర్దూ కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో మెగా డి. సి. వ్రాసిన ఉర్దూ అభ్యర్థుల కు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించి ఉచిత మెటీరియల్ అందించడం జరిగిందన్నారు.. శిక్షణ పొందిన వారి లో 12 మంది అభ్యర్థులు ఉపాధ్యాయ వృత్తిలో స్థిరపడడం, వీరిని జమీత ఉలమ హీంద్ తరుపున సన్మానించండం హర్షనియం అన్నారు.. హాఫీజ్ అంజద్ బాష సిద్దిఖి ముస్లిం సమాజం లో నైతిక విలువలు పెంపుందెకు, ఉర్దూ విద్యార్థులకు గుణాత్మకం గా విద్యా అందించటకు చేస్తున్న కృషి అని కొనియాడారు..తదనంతరం మెగా డి. ఎస్.సి ద్వారా ఉర్దూ ఉపాధ్యాయ వృత్తి లో స్థిర పడిన ఉర్దూ ఉపాధ్యాయలు, ఎండి. ఇక్బాల్,ఖాజ,జవాద్, జబీన్, నసీమ, ఆలీయ, జరీన, నజ్మా, కౌసర్, మెఘన, తదితరుల ను ఘనం గా సన్నానించారు.. ఈ సందర్భంగా జొయ ఉర్దూ కోచింగ్ నిర్వహకులు, సి. అబ్దుల్ అజీజ్, అంజద్ షరీఫ్, షమీమ్ బాను ను ఘనంగా సన్నానించారు.. తదనంతరం ఎన్. ఎమ్. డి. ఫెరొజ్ ను జమీత ఉలమ హీంద్ తరుపున ఘనంగా సన్మానించారు... ఈ కార్యక్రమంలో జమీత ఉలమ హీంద్ నాయకులు, అబ్దుస్ సలామ్, అయ్యూబ్, ఖాజ,అబ్దుర్ రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 24న ప్రజా సమస్యల పరిష్కార వేదిక

## అర్జీలు "meekosam.ap.gov.in" లో నమోదు చేసుకోవచ్చు

## సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో**

నవంబర్ నెల 24న (సోమవారం) నంద్యాల జిల్లా కలెక్టరేట్తో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీలు స్వీకరించబడునని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ అర్జీలను ప్రత్యక్షంగా ఇవ్వడమే కాకుండా, ఆన్లైన్లో meekosam.ap.gov.in ద్వారా కూడా సమర్పించవచ్చన్నారు. అర్జీ పరిష్కార స్థితి గురించి తెలుసుకోవడానికి వెబ్సైట్లోనూ లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చని ఆమె చెప్పారు. అర్జీదారులు మొదట తమ మండల, డివిజన్ లేదా మున్సిపల్ కార్యాలయంలోని అధికారులకు అర్జీలు ఇవ్వాలని, అక్కడ పరిష్కారం కాని సమస్యలు మాత్రమే జిల్లా కేంద్రంలోని వేదికకు రావలసిందిగా కలెక్టర్ సూచించారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో ఉదయం 9:30 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులందరూ



తప్పనిసరిగా హాజరుకావాలని ఆమె ఆదేశించారు.

# చాగలమర్రిలో అవని ఆర్థో స్పైన్ డెంటల్ క్లినిక్ ఆధ్వర్యములో ఉచితంగా మెగా వైద్య శిబిరం



**చాగలమర్రి న్యూస్ పల్లె వెలుగు:**

నంద్యాల జిల్లా చాగలమర్రి పట్టణములో చెట్టూరు బస్టాండ్ లో నాగిహర్ష కాంప్లెక్స్ లో అవని ఆర్థోస్పైన్ డెంటల్ క్లినిక్ ఆధ్వర్యములో చాగలమర్రి మండల ప్రజలకు ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వేంపల్లి వెంకట శివారెడ్డి మాట్లాడుతూ మోకాళ్ళ సమస్యతో బాధపడుతూ ఈరోజు దాదాపుగా 50 మందికి పైగా ఉచితంగా వైద్య సేవలు నిర్వహించామని తెలిపారు.అదే విధంగా మా ప్రత్యేకతలు విరిగిన ఎముకలకు ,(పిండి కట్టు) సిమెంట్ కట్టు మరియు శస్త్ర చికిత్స చేయబడును అని తెలిపారు.మోకాళ్ళ నొప్పులకు , అరుగుదలకు ప్రత్యేక చికిత్స,విరిగిన , తొలిగిన తుంటి ఎముకలకు ఆపరేషన్ ద్వారా సరిచేయుటా మరియూ , వెన్నపూస సంబంధించిన సమస్యలకు చికిత్స , మెడ, నడుము నొప్పి , స్పాండిలైటిస్ , మడమ నొప్పి వంటి వాటికి చికిత్స చేస్తామని తెలిపారు. అడ్రస్ ప్రొద్దుటూరు పట్టణములో జమ్మలమడుగు మెయిన్ రోడ్డు , లక్ష్మీ టవర్స్ ఎదురుగా , చింతచెట్టు సెంటర్ నందు అవని హాస్పిటల్ 24/7 గంటలకు అన్ని వేళల అత్యవసర సమయాలకు చికిత్స చేయబడును అని తెలిపారు.అవని డెంటల్ క్లినిక్ డా. కె కుముద కాస్మటిక్ డెంటల్ సర్జన్ దంత వైద్య నిపుణులు మాట్లాడుతూ అన్నీ దంత సంబంధిత సమస్యలకు చికిత్స చేయబడును అని తెలిపారు. ప్రతి నెల 2వ ఆదివారం అవని ఆర్తోస్పైన్ డెంటల్ క్లినిక్ ఆధ్వర్యములో ఉచిత వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో రంప్వా అధ్యక్షులు డాక్టర్ ఎస్.మాలిక్ అహ్మద్ , రామకృష్ణ మెడికల్ స్టోర్ అధినేత తొమ్మంద్రు నాగేంద్ర కుమార్ , డాక్టర్లు , మరియూ పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# రేపు నగరపాలక ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

## నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**



కర్నూలు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' కార్యక్రమం సోమవారం ఉదయం 10:30 గంటలకు స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నిర్వహించనున్నట్లు కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి నగరపాలకకు చెందిన అన్ని విభాగాల అధికారులు హాజరు అవుతారని, కాలనీల్లోని మౌలిక వసతులు, రహదారులు, డ్రైనేజీ, వీధి వెలుగులు, పరిశుభ్రత వంటి సమస్యలను ప్రజలు లిఖిత పూర్వకంగా సమర్పించవచ్చని తెలిపారు. ప్రతి ఫిర్యాదు స్వీకరించబడిన వెంటనే సంబంధిత అధికారులకు పంపి, పరిష్కారం కోసం నిర్దిష్ట గడువులు నిర్ణయించబడతాయని ఆయన వెల్లడించారు. అదేవిధంగా, ప్రతి ఫిర్యాదు పురోగతిని పౌరులు స్వయంగా https://Meekosam.ap.gov.in వెబ్సైట్ ద్వారా తెలుసుకోవచ్చని కమిషనర్ వివరించారు.

# మహానందీశ్వరుడి సేవలో జాయింట్ కలెక్టర్



**మహానంది, పల్లె వెలుగు**

మహానంది పుణ్యక్షేత్రంలో నంద్యాల జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ దంపతులు పూజలు నిర్వహించారు. ఆదివారం వీరికి ఆలయ ఏఈవో మధు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకుని, అభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం ఏఈఓ శేష వస్త్రంతో సత్కరించగా, వేద పండితులు రవిశంకర అవధాని వేద ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. వీరి వెంట మహానంది తహసిల్దార్ రమాదేవి, ఆర్ ఐ సుబ్బారావు పాల్గొన్నారు.

# వైద్య రంగంలో కర్నూలు ముందంజ

## ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి

## ఘనంగా 'అంకుర-అపెక్స్' ఆసుపత్రి ప్రారంభం



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

కర్నూలు నగరంలోని గాయత్రి ఎస్టేట్లో నూతనంగా ఏర్పాటు చేసిన "అంకుర-అపెక్స్" (Ankura-Apex) హాస్పిటల్ను పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చరిత రెడ్డి మాట్లాడుతూ.. కర్నూలు నగరం వైద్య పరంగా శరవేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. నగర వాసులకు అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి రావడం సంతోషకరమని పేర్కొన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులు పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండేలా, తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యాన్ని అందించాలని ఆసుపత్రి యాజమాన్యానికి సూచించారు. అనంతరం ఆసుపత్రిలోని వార్డులు, వైద్య పరికరాలను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి నిర్వాహకులు, వైద్య బృందం, స్థానిక నాయకులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు నవంబర్ 23:** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఈయ బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఈర్నపాడు గ్రామంలో ఆదివారం జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో వలి అనే వ్యక్తి గాయపడ్డాడు. ఈర్ణ పాడు గ్రామానికి చెందిన వలి అనే ట్రాక్టర్ డ్రైవర్ ట్రాక్టర్లో ధాన్యాన్ని తోలి మోటార్ సైకిల్ పై భోజనానికి ఇంటికి వస్తున్నాడు.



అదే సమయంలో కడమల కాలువ గ్రామం నుండి ధాన్యం లోడుతో వస్తున్న లారీ వెనక బోల్టాలు తగిలి వలి క్రింద పడ్డాడు. దీంతో డ్రైవర్ వలి కుడికాలికి బోల్టాలు తగిలి కుడికాలు చితికి పోయింది. వెంటనే అతన్ని చికిత్స నిమిత్తము నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# భగవాన్ సత్యసాయి బాబా చేసిన సేవలు శాశ్వతం

### కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

భగవాన్ సత్యసాయి బాబా గారు ప్రాజెక్ట్ ల నిర్మాణం పరంగా, వైద్య కళాశాలలు, విద్యా సంస్థల ఏర్పాటు పరంగా చేసిన సేవలు శాశ్వతం అని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు తెలిపారు. ఆదివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి సందర్భంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కర్నూలు ఎంపీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకను రాష్ట్ర పండుగగా నిర్వహించాలని ఆదేశాలు జారీ చేయడం సంతోషంగా ఉందన్నారు.. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా అనంతపురం జిల్లాలోని పుట్టపర్తిలో జన్మించారన్నారు.. అనంతపురం జిల్లా రాజస్థాన్ లాగా ఎడారి ప్రాంతంగా మారిపోతుందనే సమయంలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా గారు జన్మించి ప్రాజెక్ట్ లను నిర్మించి, వైద్య కళాశాలలు, విద్యా సంస్థలు నిర్మాణం చేసి అనంతపురం జిల్లాను అని విధాలుగా అభివృద్ధి చేసారన్నారు... భగవాన్ శ్రీ సత్యసాయిబాబా అనంతపురం జిల్లాకు చేసిన సేవలు విస్తారమైనవి, శాశ్వతమైనవి, కోట్లాది మందికి ఉపయోగపడేవి అన్నారు. ఆయన సేవా కార్యక్రమాలు అనంతపురం జిల్లాలో విద్య, వైద్యం, నీటి సరఫరా, ఆధ్యాత్మిక పర్యాటకం వంటి రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చాయన్నారు.సాయి సంస్థల ద్వారా ప్రపంచవ్యాప్తంగా విద్యా, వైద్యం, మానవత, ఆధ్యాత్మిక మరియు సామాజిక సేవలను అందించారన్నారు.. ఇవి బాబా గారి బోధనలైన సత్యం, ధర్మం, శాంతి మరియు ప్రేమ అనే నాలుగు సూత్రాల నుండి ప్రేరణతో నిర్వహించబడుతునాయన్నారు.. ప్రపంచ వ్యాప్తంగా 166 దేశాల్లో సాయి సేవా సంస్థలు ఉన్నాయన్నారు... మనందరం కూడా బాబా గారిని ఆశయాలను పాటించాలన్నారు.. ట్రస్ట్ సభ్యులు అందరికి మా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని, వారి నుండి సహాయ సహకారాలు జిల్లాకు ఎపుడు ఉండాలని కోరారు. జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి మాట్లాడుతూ ప్రేమే మన మతం, ప్రేమే మన కులం అని భగవాన్ సత్యసాయి బాబా గారు చెప్పడం జరిగిందన్నారు... బాబా సేవా సమితి వారు నిస్వార్థ, అంకితభావంతో సేవలు అందిస్తారనే విషయాలను వినడం జరిగిందన్నారు.. అనంతపురంలో భగవాన్ సత్యసాయి బాబా గారు ఏర్పాటు చేసిన విద్యా సంస్థలను, వైద్యశాలను స్వయంగా సందర్శించడం జరిగిందన్నారు... అనంతపురం జిల్లా మొత్తం కరువు ప్రాంతంగా ఉండేదని అటువంటి తరుణంలో బాబా గారు ప్రాజెక్ట్ లను తీసుకొని వచ్చి ప్రజల నీటి సమస్యను తీర్చారన్నారు.. సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింస అనే 5 సూత్రాల మీద బాబా గారు జీవితాన్ని గడపడం జరిగిందన్నారు.. మనం అందరం కూడా వాటిని పాటించాలన్నారు.. రాయలసీమ ప్రజలు కొంచెం ఏమైనా సహాయం చేసిన జీవితాంతం గుర్తు పెటుకుంటారన్నారు.. కర్నూలు లో నిరక్షరాస్యత కొంచెం ఎక్కువగా ఉందని, అక్షరాస్యత పెంచే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.. అందుకు గాను ఆర్గనైజేషన్ వారు కూడా సహ కరించాలని కలెక్టర్ కోరారు.భగవాన్ సత్యసాయి బాబా గారు చెప్పిన సందేశాలు మనందరం పాటించాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, డి ఆర్ ఓ సి.వెంకట నారాయణమ్మ, సెట్కూర్ సీఈవో వేణుగోపాల్, ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, డి సి హెచ్ ఎస్ డా.జాఫ్రుల్లా, మలేరియా అధికారి నూకరాజు , ట్రస్ట్ ప్రెసిడెంట్ కృష్ణారెడ్డి, కన్వీనర్ అశోక్ కుమార్, పీ.లక్ష్మీ సరోజ, ట్రస్ట్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు..

# సత్యసాయి సేవలు ఆదర్శనీయం

### ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి

### ఓర్వకల్లు బాల భారతి స్కూల్‌లో ఘనంగా శతజయంతి వేడుకలు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

ఓర్వకల్లు మండలంలోని బాల భారతి స్కూల్‌లో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాణ్యం శాసనసభ్యురాలు గౌరు చరిత రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా సత్యసాయి బాబా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఎమ్మెల్యే చరిత రెడ్డి మాట్లాడుతూ.. 'మానవ సేవే మాధవ సేవ' అని చాటిచెప్పిన మహనీయుడు సత్యసాయి బాబా అని కొనియాడారు. విద్య, వైద్యం, నీటి సరఫరా వంటి రంగాల్లో సత్యసాయి ట్రస్ట్ చేసిన సేవలు వెలకట్టలేనివని, నేటి విద్యార్థులు బాబా బోధనలను ఆదర్శంగా తీసుకుని సేవా భావంతో మెలగాలని సూచించారు. పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, సత్యసాయి భక్తులు, , గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలుకు సంబంధించి తూకాల్లో మోసాలకు పాల్పడితే చర్యలు తప్పవు

### లీగల్ మెట్రాలజీ శాఖ ద్వారా తనిఖీలు నిర్వహిస్తున్నాం

### 12 కేసులు నమోదు, రూ.90 వేలు జరిమానా విధించాం

### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

రైతుల నుండి పత్తి కొనుగోలుకు సంబంధించి వ్యాపారులు తూకాల్లో మోసాలకు పాల్పడితే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి హెచ్చరించారు. ఈ నెల 18 వ తేదీ నుండి 22 వ తేదీ లీగల్ మెట్రాలజీ శాఖ ఆధ్వర్యంలో గూడూరు, కోడుమూరు, గోనెగండ్ల, దేవనకొండ, ఆదోని, కోసిగి తదితర మండలాల్లో ఉన్న పత్తి కమిషన్ ఏజెంట్లు, ట్రేడర్లు, వేజ్ బ్రిడ్జి లు, గిన్నింగ్ ప్రెస్ యూనిట్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించామని కలెక్టర్ తెలిపారు. కొందరు వ్యాపారస్తులు ఉపయోగిస్తున్న తూకపు యంత్రాలు రీ-వెరిఫికేషన్/స్టాంపింగ్ గడువు దాటినవని గుర్తించి, లీగల్ మెట్రాలజీ చట్టం, 2009లోని సెక్షన్ 8/25 మరియు 30 ప్రకారం 12 కేసులు నమోదు చేసి, సంబంధిత కేసులను చట్టప్రకారం కాంపౌండ్ చేసి రూ. 90 వేల జరిమానాలు విధించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. వ్యాపారులందరూ వారు వాడే తూకపు యంత్రాలను కచ్చితంగా లీగల్ మెట్రాలజీ శాఖ వారిచే సరి చూసి, ముద్ర వేయించుకోవాలని, తదుపరి లీగల్ మెట్రాలజీ శాఖ వారిచే జారీ చేయబడ్డ వెరిఫికేషన్ సర్టిఫికేట్ ను తమ వ్యాపార సముదాయములో ప్రదర్శించాలని కలెక్టర్ ఆదేశించారు..అలాగే వినియోగదారులు కూడా తూకపు యంత్రాలపై లీగల్ మెట్రాలజీ శాఖ వారిచే ముద్ర వేయించుకున్నారా లేదా అని గమనించాలని సూచించారు. తూకాల్లో మోసాలు జరుగకుండా లీ గల్ మెట్రాలజీ శాఖ ఆధ్వర్యంలో నిరంతరం తని ఖీలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వివరించారు.

# ధార్మిక జీవన మార్గదర్శిని భగవద్గీత

### -మండల విద్యాధికారి హెచ్. రఘునాయక్

### -భక్తిశ్రద్ధలతో భగవద్గీత కంఠస్థ పఠన పోటీలు



**డోన్. నవంబరు 23 . (పల్లె వెలుగు ):** మానవాళి వ్యక్తిత్వ వికాసానికేకాకుండా ధార్మిక జీవన మార్గాన్ని చూపే గొప్ప గ్రంథం శ్రీమద్భగవద్గీత అని, దాన్ని చదవటము, అవగాహన చేసుకోవటము, జీవితానికి అన్వయం చేసుకోవడం ద్వారా జీవన్ముక్తులవుతారని, ఆదర్శవంతమైన సమాజరూప కల్పనకు తోడ్పడుతారని డోను మండల విద్యాధికారి2 హెచ్. రఘునాయక్ అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో భగవద్గీతా జయంతిని పురస్కరించుకొని ఆదివారం నంద్యాల జిల్లా స్థాయి భవద్గీత కంఠస్థ పఠన పోటీలు డోన్ పట్టణంలోని శ్రీ సుధ బాలుర ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నిర్వహించారు.ఆరు నుండి తొమ్మిదవ తరగతి విద్యార్థులకు 14వ అధ్యాయము గుణత్రయవిభాగయోగము ఒక విభాగంగా, 10వతరగతి నుండి ఇంటర్మీడియట్ విద్యార్థులకు 16వ అధ్యాయము దైవాసుర సంపద్విభాగయోగం ఒక విభాగగా, 18 నుంచి 45 సంవత్సరంలలోపు వారికి 'నిత్య జీవితంలో భగవద్గీత-భావ విశ్లేషణ' పోటీలు నిర్వహించారు. వివిధ పాఠశాలల నుంచి మరియు స్వచ్ఛందంగా అభ్యర్థులు పాల్గొన్నారు. ఆరు నుంచి తొమ్మిదవ తరగతి విద్యార్థుల విభాగంలో బి.సుస్మిత, ఎస్.నాగసాయి చతురశ్రీ, సి.గీతికలుబీ 10వతరగతి- ఇంటర్మీడియట్ విభాగంలో జి.బి. అవినాశ్, సాయి కార్తీక్, జి. షణ్ముఖసాయిలు, 18 నుంచి45 సంవత్సరాలలోపు విభాగం వారిలో జె. దీపిక, ఎ.సునీల్ కుమార్, కె. చంద్రబాబు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను పొందారు. తిరుమల తిరుపతి దేవస్థానములు నుండి జ్ఞాపిక, ప్రశంసా పత్రము మరియు నగదు బహుమతులను అందించారు. బహుమతి ప్రధాన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల విద్యాధికారి2 చే అందించారు. న్యాయ నిర్ణేతలుగా జిల్లా విశ్రాంత న్యాయాధికారి కాశీభట్ల శివ ప్రసాద్, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు గొల్ల శివన్న, అద్యాపకులు ఎస్. వరలక్ష్మీ, డాక్టర్ దేవి దయానంద్ సింగ్, డాక్టర్ తొగట సురేశ్ బాబు, పసుపులేటి నీలిమ, ఎం.శ్రీసుధ, జి.వనజ కుమారి, జి.భానోజీ రావు, పాల్గొన్నారు. విశ్రాంత జిల్లా న్యాయాధికారి కాశీభట్ల శివప్రసాద్ మాట్లాడుతూ జాతి, కుల, మత, వర్గ, వివక్ష లేకుండా సర్వమానవాళికి జీవన్ముక్తులయ్యే మార్గాన్ని ప్రసాదించేటువంటి గ్రంథం భగవద్గీత అని, అది భారతీయ సనాతన ధార్మిక సాంప్రదాయాల మూలకందమని, భారత మాజీ రాష్ట్రపతి భారతరత్న అబ్దుల్ కలాం లాంటి వారి జీవన సహచరిఅని, గీతా ప్రాముఖ్యాన్ని, ఆవశ్యకతలను వివరించారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకట రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో, ప్రజలలో ధార్మిక చైతన్యాన్ని కలిగించేందుకు దేవస్థానం చేపడుతున్న కార్యక్రమాల్లో భవద్గీత జయంతి ఉత్సవాలు ఒక భాగమని, ఇందులో విద్యార్థులు ప్రజలు ఉత్సాహంగా పాల్గొనడం ఎంతో ఆనందదాయకమని అందరూ ధార్మిక ప్రవృత్తిని అలవర్చుకొని మన సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణలో భాగస్వాములు కావాలని, విశ్వ కళ్యాణ కారకమైన భారత సనాతన సంస్కృతి వ్యాప్తికి ఇతోధికంగా అందరూ కృషి చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రిన్సిపల్ ఎ.మరిచార్లెస్, వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులతోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ముందుగా శ్రీమద్భగవద్గీత మరియు శ్రీకృష్ణ భగవానుడి చిత్రపటానికి పూజలు చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

# తిరుపాడు గ్రామంలో మెగా ఉచిత వైద్య శిబిరం

గడివేముల పల్లె వెలుగు దిన పత్రిక



పాణ్యం నియోజకవర్గం గడివేముల మండలం తిరుపాడు గ్రామంలో ప్రముఖ (దిలీప్ ఆర్తో కేర్ ) నంద్యాల క్రిటికల్ సెంటర్ వైద్యాశాల నుండి వచ్చిన ఐదుగురు అన్ని డిపార్ట్మెంట్స్ కి సంబంచిన డాక్టర్స్ ద్వారా మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయటం జరిగింది.ఈ క్యాంపు లో డాక్టర్ వివేకానంద రెడ్డి , దిలీప్ రెడ్డి మనోహర్ రెడ్డి గారు, జయచంద్ర , మానస మేడం సేవలందించారు.ఈ కార్యక్రమం బొమ్మన మురళీధర్ రెడ్డి, వెంకటశివుడు(%=వీూ%) ఆర్.ఎం.పి బివిఎన్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.గ్రామ ప్రజలు పలు సమస్యల పైన వైద్యులనుసంప్రదించి తగిన వైద్యం తీసుకున్నారు.ప్రతి ఒక్కరికి ఉచితంగా మందులు, బీపీ,షుగర్, ఈసీజీ టెస్ట్ లు ఉచితంగా అందించారు. తిరుపాడు మరియు చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేయనుకున్నారు.

# నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

### చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి

### జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీయస్



**కర్నూలు పల్లెవెలుగు క్రైమ్**

కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu
RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com